



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 363 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 2 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :363 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 2 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## హైకోర్టులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు భారీ ఊరట

- శాంతా శ్రీరామ్ కన్ స్ట్రక్షన్స్ కేసులో రంగనాథ్‌ను కమిషనర్‌గా తొలగించాలన్న సింగిల్ బెంచ్
- సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సవాల్ చేసిన రంగనాథ్
- విచారణ చేపట్టి, సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సస్పెండ్ చేసిన హైకోర్టు డివిజన్ బెంచ్

పెన్ పవర్ డెస్క్:హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. రంగనాథ్‌ను కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించాలంటూ సింగిల్ జడ్జి - మిగతా 2లో

## సింధు జలాల వివాదం.. నీటిని ఆయుధంగా వాడొద్దన్న పాకిస్థాన్ ప్రధాని

- ఎస్‌సీఓ సదస్సులో సింధు జలాల ఒప్పందంపై పాక్ ప్రధాని ప్రస్తావన
- నీటిని రాజకీయ ఆయుధంగా వాడరాదని షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్య
- హేగ్ మధ్యవర్తిత్వ కోర్టు తీర్పును తీవ్రంగా వ్యతిరేకించిన భారత్
- పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఒప్పందాన్ని నిలిపివేసినట్లు స్పష్టం చేసిన ఇండియా

- మిగతా 2లో



## స్థానిక సంస్థల ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకోవాలి

- ప్రతి స్థానంలో పోటీకి సిద్ధం కావాలి.
- ఏకగ్రీవాలకు అవకాశం ఇవ్వకుండా కార్యాచరణ రూపొందించాలి.
- అధికార బలం, పోలీసుల ఒత్తిళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి.
- కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని జగన్ భరోసా.
- వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన మేలును ప్రతి ఇంటికీ వివరించాలి.
- కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలి.
- ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడాలి.
- గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి.



పెన్ పవర్ డెస్క్:స్థానిక సంస్థల ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకుని ప్రతి స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు పోటీ చేసేలా ఇప్పటి నుంచే సిద్ధం కావాలని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

- మిగతా 2లో



## పాక్ దుర్బుద్ధి.. మోదీ లేకుండా ఎస్‌సీఓ గ్రూప్ ఫొటో

- గ్రూప్ ఫొటో నుంచి మోదీని పాక్ తొలగించింది
- రౌండ్‌టేబుల్ వీడియోలోనూ మోదీ భాగాన్ని ఎడిట్ చేసింది
- పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఖాతాల్లో ఫొటో, వీడియో షేర్
- మోదీ మాత్రం పూర్తి గ్రూప్ ఫొటోను షేర్ చేశారు
- ఉగ్రవాదం వ్యూహాత్మక సంపద కారాదని మోదీ స్పష్టం చేశారు
- పాక్ చర్యలపై నెటిజన్ల విమర్శలు - మిగతా 2లో



## ఉత్తరాంధ్ర చరిత్రలో అపురూప ఘట్టం..

### నేడు పాయకరావుపేటలో గోదావరి జలాలకు సీఎం చంద్రబాబు జల హారతి

- పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు గోదావరి జలాలు
- నేడు పాయకరావుపేటలో జలాలకు హారతి ఇచ్చి విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు
- 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్షల మందికి తాగునీరు అందించే లక్ష్యం
- నాలుగు నదులు, తూర్పు కనుమలు దాటుతూ సాగిన కాలువ నిర్మాణం
- భవిష్యత్తులో ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానం చేసి 8 లక్షల ఎకరాలకు నీరు

- మిగతా 2లో

## బటన్ నొక్కడం కాదు.. ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇస్తున్నాం

- మొగల్తూరులో చంద్రబాబు సభ
- పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడి
- మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, డ్వాక్రా సంఘాలకు ప్రోత్సాహం అందిస్తామని హామీ
- నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే తన ఆశయమని స్పష్టీకరణ
- పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా



పెన్ పవర్ డెస్క్:"గత పాలకులు బటన్ నొక్కి చేతులు దులుపుకొన్నారు, రోడ్ల నిండా గుంతలు పెట్టారు. కానీ మేం అలా కాదు.. ప్రతి అవ్వాతాత ఇంటికి వచ్చి వారికి గౌరవంగా పెన్షన్ అందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు సూత్రాలతో ముందుకు సాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గంలోని మొగల్తూరులో మంగళవారం నిర్వహించిన 'పేదల సేవలో ప్రజా వేదిక' కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఆయన ప్రారంభించి ప్రసంగించారు.

గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఉండేదని, తమ ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికిందని చంద్రబాబు అన్నారు. వాలంటీర్ వ్యవస్థను దుర్వినియోగం చేసిన గత పాలకుల తీరును ఆయన తప్పుబట్టారు. ఇప్పుడు తాము నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి, పెంచిన పెన్షన్లను అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న చంద్రబాబు, 31 ఏళ్ల క్రితం ఇదే రోజు (సెప్టెంబరు 1) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేశానని, అప్పటి నుంచి ప్రజా చైతన్యం, ప్రజా భాగస్వామ్యమే ధ్యేయంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఇప్పటివరకు పెన్షన్ల రూపంలో రూ.73,507 కోట్లు అందించామని, గత రెండేళ్లలో సంక్షేమ పథకాల

- మిగతా 2లో

## విజయసాయిరెడ్డిని సజ్జల కొట్టింది నిజమే

పెన్ పవర్ డెస్క్:'దేశవిదేశాల నుంచి ఆంధ్రులు వచ్చి ఓట్లు వేసి కూటమిని గెలిపించారు. కూటమి ప్రభుత్వ ఘనవిజయం ఒకచరిత్ర.. వైకాపా ఘోర పరాజయం కూడా చారిత్రకఘట్టం' అని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియా మాట్లాడుతూ.. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ వైకాపా వికృత రాజకీయం చేస్తుందన్నారు. హిందూ మతానికి ఘోర

- మిగతా 2లో



## అక్షర ఆంధ్రకు అద్భుత ఫలితాలు..

### వచ్చే సెప్టెంబరుకు 100 శాతం అక్షరాస్యత:

- పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖలపై మంత్రి నారా లోకేశ్ సమీక్ష
- వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధనకు పక్కా ప్రణాళికలు
- అక్షర ఆంధ్ర కార్యక్రమంతో ఏడాదిలో 25 లక్షల మందికి అక్షరజ్ఞానం
- బడిబయట ఉన్న 1.64 లక్షల మంది పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశం
- మధ్యాహ్న భోజనంపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని తల్లిదండ్రులకు, టీచర్లకు సూచన
- ఇంటర్ విద్యార్థులకు 'తల్లికి వందనం' కింద రూ.1051 కోట్ల ఆర్థిక సాయం - మిగతా 2లో



## రైతు ఇంటికి సీఎం విజయ్.. బామ్మకు సర్‌ప్రైజ్ గిఫ్ట్

- సేలం జిల్లాలో తమిళనాడు సీఎం విజయ్ పర్యటన
- రైతు ఇంట్లో ఆకస్మికంగా ఆగిన ముఖ్యమంత్రి
- సీఎంను చూసి ఆనందంతో ఉబ్బితబ్బిబ్బైన బామ్మ
- తన కళ్లజోడును బామ్మకు బహుమతిగా ఇచ్చిన విజయ్

పెన్ పవర్ డెస్క్:తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన పర్యటనలో ఒక రైతు కుటుంబానికి అనూహ్య రీతిలో ఆశ్చర్యాన్ని కలిగించారు. మంగళవారం సేలం జిల్లాలో పర్యటించిన ఆయన, ఒక గ్రామంలో ఆకస్మికంగా

- మిగతా 2లో



## ల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అమలుకు లైన్ క్లియర్..

- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై స్టే ఎత్తివేసిన హైకోర్టు
- తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా డివిజన్ బెంచ్ తీర్పు
- సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేసిన ధర్మాసనం
- ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో జోక్యంపై కీలక వాదనలు
- పథకాల అమలుకు తొలగిన అడ్డంకులు - మిగతా 2లో




## 1,000 దాటిన మరణాలు.. 700 మృతదేహాలు సామూహిక ఖననం

పెన్ పవర్ డెస్క్:నేపాల్ వరదల్లో గల్లంతైన వారి కోసం ఆరో రోజూ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటివ రకు 1003 మృతదే హాలను సహాయక బృందాలు వెలికితీశాయి. సుమారు 4వేల మంది ఆచూకీ ఇంకా లభించలేదు.

- మిగతా 2లో






## సింధు జలాల వివాదం.. నీటిని ఆయుధంగా వాడొద్దన్న పాకిస్థాన్ ప్రధాని

షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు వేదికగా భారత్–పాకిస్థాన్ మధ్య సింధు జలాల ఒప్పందం వివాదం మరోసారి చర్చనీయాంశమైంది. మంగళవారం ఈ అంశాన్ని ప్రస్తావించిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయ అస్త్రంగా మలుచుకోకూడదని భారత్‌ను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ఒప్పందాలను వాటి అసలు స్ఫూర్తికి అనుగుణంగా అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హేగ్‌లోని శాశ్వత మధ్యవర్తిత్వ న్యాయస్థానం సింధు జలాల ఒప్పందం చెల్లుబాటును సమర్థిస్తూ, వివాద పరిష్కార యంత్రాంగం కొనసాగుతుందని తీర్పు వెలువరించిన మరుసటి రోజే షెహబాజ్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ఈ న్యాయస్థానం తీర్పును భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. అసలు, ఆ కోర్టు ఏర్పాటే చట్టవిరుద్ధమని, దాని పరిధిని తాము గుర్తించబోమని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటికే స్పష్టం చేసింది. సదరు ట్రైబ్యునల్ విచారణలో భారత్ పాల్గొనలేదని, ఆ తీర్పులు తమ జలవిద్యుత్ ప్రాజెక్టులపై ఎలాంటి ప్రభావం చూపబోవని తేల్చిచెప్పింది. 2025 ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసింది. తాజా తీర్పు వెలువడినప్పటికీ, ఈ విషయంలో తన వైఖరిలో ఎలాంటి మార్పు లేదని భారత్ పునరుద్ఘాటించింది. ఇదే ఎస్‌సీఓ సదస్సులో ప్రసంగించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఉగ్రవాదంపై పోరాటంలో ద్వంద్వ ప్రమాణాలు పాటించడం తగదని హెచ్చరించారు. ఉగ్రవాదానికి అందుతున్న నిధులు, నియామకాలు, సురక్షిత స్థావరాలను కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. ఈ పరిణామాలతో భారత్–పాకిస్థాన్ మధ్య ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్తతల మధ్య సింధు జలాల వివాదం మరోసారి కీలక అంశంగా మారింది.

## హైకోర్టులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు భారీ ఊరట

- మొదటి పేజి తరువాయి

ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ రద్దు చేసింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 3వ తేదీకి వాయిదా వేసింది. మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా, లోతుకుంట గ్రామంలోని సర్వే నెంబర్లు 1, 2లలో ఉన్న సుమారు 40 ఎకరాల భూమిలో ఈ నెల 17న అధికారులు కూల్చివేతలు చేపట్టారు. ఈ చర్యను సవాలు చేస్తూ శాంతా శ్రీరామ్ కన్ స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా గతంలో సింగిల్ జడ్జి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
కోర్టు ఆదేశాలను పదేపదే ఉల్లంఘించే అధికారులు చట్టబద్ధమైన పాలనకు ప్రమాదకరమని, అలాంటి వ్యక్తులు బాధ్యతాయుతమైన పదవుల్లో కొనసాగకూడదని సింగిల్ జడ్జి అభిప్రాయపడ్డారు. గత ఐదేళ్లలో 9,290 కోర్టు ధిక్కరణ కేసులు పెండింగ్‌లో ఉండగా, కేవలం ఏడాదిన్నర కాలంలోనే ఒక్క రంగనాథ్‌పైనే 63 కేసులు నమోదు కావడం అసాధారణమని కోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ఆయనను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. అయితే, సింగిల్ జడ్జి ఇచ్చిన ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ రంగనాథ్ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, తాజాగా డివిజన్ బెంచ్ ఆ తీర్పును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## స్థానిక సంస్థల ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకోవాలి

- మొదటి పేజి తరువాయి

ఎక్కడా ఏకగ్రీవాలకు అవకాశం ఇవ్వకుండా గ్రామాలు, వార్డుల వారీగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. పులివెందుల పర్యటనలో భాగంగా భాకరాపురం క్యాంప్ కార్యాలయంలో వైఎస్ జగన్ ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు, వినతులను ఆయన ఓపికగా విన్నారు. అనంతరం పార్టీ నాయకులతో మాట్లాడి స్థానిక సంస్థల ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. అధికార బలం, పోలీసులను అడ్డుపెట్టుకుని ఒత్తిళ్లు, దౌర్జన్యాలకు పాల్పడితే ధైర్యంగా, సంఘటితంగా ఎదుర్కోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రజలకు జరిగిన మేలును ప్రతి ఇంటికీ వివరించాలని జగన్ సూచించారు. గ్రామ సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ, నాడు-–నేడు, ఆరోగ్యశ్రీ, రైతులు, మహిళలు, విద్యార్థులు, పేదలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలపై నిరంతరం పోరాడాలని పార్టీ శ్రేణులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## విజయసాయిరెడ్డిని సజ్జల కొట్టింది నిజమే

- మొదటి పేజి తరువాయి

అన్యాయం జరిగిందని ఎలా మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ఆలయాల్లో రథాలు తగులబడినప్పుడు, విగ్రహాల తలలు తెగ్గొట్టినప్పుడు, సింహాలు చోరీకి గురైనప్పుడు వైకాపా నేతల నోళ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏపీని అస్థిరం చేయాలని ఓ భయానక వాతావరణం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పరిశ్రమలు, పెట్టుబడులు రాకూడదని ఫేక్ వీడియోలతో ప్రచారాలు చేస్తే.. చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. వైకాపా క్రెడిట్ చోరీ చూస్తుంటే నాగార్జునసాగర్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టులు కట్టింది జగన్ అని చెప్పేట్టు ఉన్నారని ఎద్దేవా చేశారు. "విజయసాయిరెడ్డి నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ఎంత నీచంగా, ఘోరంగా మాట్లాడారో అందరికీ తెలుసు. విజయసాయిని సజ్జల కొట్టింది నిజమే. మంగళగిరిలో ప్లీనరీ జరిగేటప్పుడు వేదికపై ఎవరితో మాట్లాడించాలనే దానిపై ఇద్దరి మధ్య వివాదం తలెత్తి, మాటామాటా పెరిగి కొట్టింది వాస్తవమే. విజయసాయిరెడ్డి 72 అవమానాలు జరిగాయని చెప్పారు. నాకు ఒక్కడికే తెలిసి మరో ఘోర అవమానం జరిగింది. తన సొంతూరైన తాళ్లపూడికి వచ్చినప్పుడు.. కాకుపల్లి సెంటర్‌లో వంద వాహనాలతో ఘనంగా స్వాగతం పలికారు. దానిపై విజయసాయిని సజ్జల నీచాతినీచంగా దూషించారు. ఆ మాటలు నా నోటితో నేను చెప్పలేను" అని కోటంరెడ్డి అన్నారు.

## రైతు ఇంటికి సీఎం విజయ్.. బామ్మకు సర్‌ప్రైజ్ గిఫ్ట్

- మొదటి పేజి తరువాయి

ఆగి స్థానిక ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఒక వృద్ధురాలు చూపిన ఆత్మీయతకు ముగ్ధుడైన ఆయన, తాను ధరించిన కళ్లజోడును ఆమెకు బహుమతిగా అందించి అందరినీ ఆశ్చర్యపరిచారు. సేలం జిల్లాలోని మెట్టూరు డ్యామ్ గేట్లను తెరిచి, సాగునీటిని విడుదల చేసే క్రమంలో ముఖ్యమంత్రి విజయ్ అక్కడికి చేరుకున్నారు. కార్యక్రమం ముగించుకుని చెన్నైకి తిరుగుప్రయాణమైన ఆయన, మార్గమధ్యలోని చిన్నకావూరు గ్రామం వద్ద తన కాన్వాయ్‌ను నిలిపివేశారు. నేరుగా రామస్వామి అనే రైతు నివాసానికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పలకరించారు. ముఖ్యమంత్రి స్వయంగా తమ ఇంటికి రావడంతో ఆ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షాతిరేకలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఒక వృద్ధురాలు ముఖ్యమంత్రిని చూడగానే అమితానందానికి లోనయ్యారు. ఆత్మీయంగా ఆయన్ను ఆలింగనం చేసుకుని, చేతిని గట్టిగా పట్టుకుని తన అనురాగాన్ని చాటుకున్నారు. అనంతరం తన పెరట్లోని తోటను ఆయనకు చూపించారు. ఆమె అభిమానానికి చలించిన విజయ్, తక్షణమే తాను ధరించిన కళ్లజోడును తీసి ఆమెకు బహుమతిగా ఇచ్చారు. ఆ తర్వాత గ్రామంలోని వృద్ధులకు చీరలు, పంచెలు పంపిణీ చేసి అక్కడి నుంచి నిష్క్రమించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, విజయ్ ఆ బామ్మకు బహూకరించిన సన్ గ్లాసులు వరల్డ్ క్లాస్ సంస్థ 'క్రిస్టియన్ డయోర్' తయారు చేసినవి. వీటి ధర రూ.50 వేలకు పైనే ఉంటుంది.

# బటన్ నొక్కడం కాదు.. ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేశామని వివరించారు.
మహిళా సాధికారత నుంచి సామాజిక న్యాయం వరకు
మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చంద్రబాబు అన్నారు. పొదుపు ఉద్యమానికి శ్రీకారం చుట్టిన డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా నిలబెట్టామని, ఇప్పుడు 'దీపం–2.0' పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్నామని చెప్పారు. గత ఏడాది లక్ష మంది డ్వాక్రా మహిళలు ఎంఎస్‌ఎంఈలుగా ఎదిగారని, ఈ లక్ష్యాన్ని మరింత పెంచుతామని, వారు తయారు చేసే ఉత్పత్తులకు 'స్వయం' బ్రాండ్‌తో మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే 'స్త్రీశక్తి' కార్యక్రమం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి వారిపై ఆర్థిక భారం తగ్గించామని అన్నారు.
సంక్షేమం అంటే కేవలం డబ్బులు పంచడం కాదని, అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలోకి తీసుకురావడమేనని సీఎం పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లో ఇంకా ఉన్న వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా వడ్డెర్లకు మైనింగ్‌లో, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు కల్పించామని, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణను అమలు చేసి సామాజిక న్యాయం చేశామని గుర్తుచేశారు.

### అభివృద్ధి, సాంకేతికతతో నవశకం

నదుల అనుసంధానంతో రాష్ట్రంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కరవు నేలకు కృష్ణా జలాలు అందించామని, శ్రీశైలం నుంచి మార్కాపురం వరకు నీళ్లు పారించడం తన జీవితంలో ఎనలేని ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రేపు గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తరలించబోతున్నామని, గోదావరి నీటిని అనకాపల్లి, విశాఖ మీదుగా వంశధార వరకు తీసుకెళ్తామని ప్రకటించారు.
గత పాలకులు పరిశ్రమలను తరిమేసి యువత భవిష్యత్తును అంధకారం చేశారని విమర్శించారు.
తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోందని, విద్యుత్ సంస్థలను సమర్థంగా నిర్వహిస్తూ 'ట్రూ డౌన్' ద్వారా ఛార్జీల భారాన్ని తగ్గించామని తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ.1.5కే అందిస్తున్నామని, ప్రపంచ మార్కెట్లో ఏపీ ఆక్వా ఉత్పత్తులను అగ్రస్థానంలో నిలుపుతామని అన్నారు. ప్రజా పాలనలో సాంకేతికతను విరివిగా ఉపయోగిస్తామని, ఏఐ ట్యూటర్, ఏఐ డాక్టర్ వంటి వ్యవస్థలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, 1.60 కోట్ల కుటుంబాలకు ఆన్‌లైన్‌లోనే ప్రభుత్వ సేవలు అందించే వ్యవస్థను రూపొందిస్తామని వెల్లడించారు. నర్సాపురం అభివృద్ధికి ఆక్వా కల్చర్ యూనివర్సిటీ, డంప్ యార్డు, డెల్టా ఆధునికీకరణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

### ఏకగ్రీవాలు వద్దనడం వారి ఓటమి భయానికి నిదర్శనం

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏ కూటమిదే విజయమని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే 'గొడ్డలి పార్టీ' స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకునేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఏకగ్రీవాలను వద్దనడం వారి ఓటమి భయానికి నిదర్శనమని, గతంలో ప్రభుత్వాలే ఏకగ్రీవాలను ప్రోత్సహించాయని గుర్తుచేశారు. ఆయారాం–గయారాంలను అరికట్టేందుకు మేయర్, చైర్మన్ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో పెట్టామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లను కూడా తగ్గించి ఆ వర్గాలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర చరిత్రలో అపురూప ఘట్టం..నేడు పాయకరావుపేటలో గోదావరి జలాలకు సీఎం చంద్రబాబు జల హారతి

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల సాగునీటి కలను సాకారం చేస్తూ గోదారమ్మ ఆ ప్రాంతంలోకి అడుగుపెడుతోంది. పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు అనకాపల్లి జిల్లా వరకు పరుగులు పెడుతున్నాయి. నాలుగు నదులను, తూర్పు కనుమల కొండలను దాటుకుని వస్తున్న ఈ జలధార, ఉత్తరాంధ్ర బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు సిద్ధమైంది. ఈ చారిత్రక ఘట్టానికి గుర్తుగా, ముఖ్యమంత్రి చంద్రబాబు (సెప్టెంబరు 2) అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో గోదావరి జలాలకు 'జల హారతి' ఇచ్చి లాంఛనంగా విడుదల చేయనున్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ ఏడాదిలోనే అనకాపల్లికి నీళ్లు అందించి, కూటమి ప్రభుత్వం తన సంకల్పాన్ని నిలబెట్టుకుంది.
మంగళవారం మధ్యాహ్నం 2:20 గంటలకు పాయకరావుపేటకు చేరుకోనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, కాలువపై నిర్మించిన రెగ్యులేటర్‌ను ప్రారంభించి నీటిని విడుదల చేస్తారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంతో ఉత్తరాంధ్ర సాగునీటి చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభం కానుంది.

### కొండలు, నదులు దాటిన ఇంజనీరింగ్ అద్భుతం

గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తరలించడం అనేది ఒక గొప్ప ఇంజనీరింగ్ అద్భుతం. ఈ ప్రయాణంలో పంపా, తాండవ, వరాహ, శారద వంటి నాలుగు నదులను, ఏలేరు కాలువను, తూర్పు కనుమలను దాటాల్సి వచ్చింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.4,192 కోట్లు వెచ్చించి అధునాతన సాంకేతికతతో నిర్మాణాలు చేపట్టింది. కొన్నిచోట్ల నదుల ప్రవాహానికి ఎగువన అక్విడెక్టులు, మరికొన్ని చోట్ల ప్రవాహానికి దిగువన సైఫన్లు నిర్మించారు. ముఖ్యంగా ఏలేరు నది గర్భం కింద నుంచి గోదావరి నీటిని తరలించేందుకు సైఫన్‌ను, పంపా నదిపై 30 మీటర్ల లోతు పునాదులతో భారీ అక్విడెక్టును నిర్మించారు. 10,634 క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తట్టుకునేలా తాండవ నదిపై 447 మీటర్ల పొడవున అక్విడెక్టు నిర్మాణం చేపట్టడం ఈ ప్రాజెక్టు సంక్లిష్టతకు నిదర్శనం.

### లక్షల ఎకరాలకు భరోసా.. భవిష్యత్తుకు మార్గం

ప్రస్తుతం విడుదల చేస్తున్న నీటితో నాలుగు జిల్లాల పరిధిలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్షల మందికి తాగునీరు అందనుంది. ఒక్క అనకాపల్లి జిల్లాలోనే 1.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం కలగనుంది. దీంతోపాటు జిల్లాలోని 110 చెరువులను నింపేందుకు జలవనరుల శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. పుష్కర ఆయకట్టు కింద 1.48 లక్షల ఎకరాలు, ఏలేరు కింద 80 వేల ఎకరాలు, పంపా, తాండవ, వరాహ తదితర ఆయకట్టుల కింద మరో 58,000 ఎకరాలకు పైగా భూమి స్థిరీకరణ జరగనుంది.
వచ్చే ఏడాది నాటికి ఈ జలాలను విశాఖపట్నం వరకు పొడిగించి, ఆపై ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. 213 కిలోమీటర్ల పొడవైన ఈ ఎడమ కాలువ ద్వారా మొత్తం 23.44 టీఎంసీల నీటిని వినియోగంలోకి తెస్తారు. ఈ బృహత్తర ప్రణాళిక పూర్తయితే అనకాపల్లి, విశాఖ, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లోని మెట్ట ప్రాంతాలతో సహా మొత్తం 8 లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు అంది, ఉత్తరాంధ్ర స్వరూపమే మారిపోనుంది.

## అక్షర ఆంధ్రకు అద్భుత ఫలితాలు.. వచ్చే సెప్టెంబరుకు 100 శాతం అక్షరాస్యత:

రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసి, సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం ఉద్యమంలా సాగుతోందని, దీని ద్వారా వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికి రాష్ట్రాన్ని వంద శాతం అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా నిలపాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో మంగళవారం పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖల ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేశ్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యావ్యవస్థలో చేపడుతున్న సంస్కరణలు, కార్యక్రమాల పురోగతిని ఆయన సమీక్షించారు.
ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... 2024 నాటికి రాష్ట్ర అక్షరాస్యత శాతం కేవలం 72.6 శాతంతో దేశంలోనే అట్టడుగున ఉందని, అయితే గత ఏడాదిగా కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో కేవలం ఒక్క ఏడాదిలోనే 25 లక్షల మంది నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా మారారని తెలిపారు. ఈ కృషిని కేంద్ర ప్రభుత్వం కూడా అభినందించిందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్రం విడుదల చేసిన వయోజన విద్య పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర అక్షరాస్యత శాతం 10 శాతం పెరిగి 82.1 శాతానికి చేరుకుందని, ఇదే స్ఫూర్తితో 2027 సెప్టెంబర్ నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని కోరారు. ఇందుకు అనుగుణంగా 2027 మార్చి నాటికి మరో 25 లక్షల మందిని, ఆపై సెప్టెంబర్ నాటికి మిగిలిన 27 లక్షల మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు అధికారులు వివరించారు. 11 ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ బృహత్ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి, ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు.

### బడిబయట పిల్లలందరినీ బడిలో చేర్పించాలి

పాఠశాల విద్యపై సమీక్షిస్తూ, రాష్ట్రంలో బడిబయట ఉన్న 1,64,821 మంది పిల్లలను గుర్తించి, వారందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఈ ఏడాది ఇప్పటికే 33 వేల మందిని పాఠశాలల్లో చేర్పించామని, మిగిలిన వారి వివరాలను 'లీప్' యాప్ ద్వారా ప్రధానోపాధ్యాయులకు పంపామని పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. పిల్లలను బడికి పంపేలా తల్లిదండ్రులను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల హాజరు శాతం 98.97 శాతంగా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, విద్యార్థుల హాజరు శాతాన్ని కూడా పెంచాలని సూచించారు. వరుసగా మూడు రోజులు బడికి రాని విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని, ఈ బాధ్యతను పాఠశాల యాజమాన్య కమిటీలకు అప్పగించాలని స్పష్టం చేశారు.

### ఇంటర్ విద్యలో పురోగతి

ఈ ఏడాది ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో మంచి ఉత్తీర్ణత సాధించామని, గత ఏడాదితో పోలిస్తే సుమారు 10 వేల అడ్మిషన్లు పెరిగాయని ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం 'సంకల్ప్ అకడమిక్ సపోర్ట్ ప్రోగ్రామ్' కింద ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేశామన్నారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఈ ఏడాది ఇంటర్ విద్యార్థులకు రూ.1051 కోట్లు అందించామని, మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా త్వరలో అందిస్తామని చెప్పారు. ఇంటర్ విద్యార్థులకు సంబంధించి నూరుశాతం అపార్ ఐడీ ఇంటిగ్రేషన్ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

### మధ్యాహ్న భోజనం నాణ్యతపై రాజీ లేదు

మధ్యాహ్న భోజనం పథకం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నాణ్యతపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు 'లీప్' యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ అందించాలని కోరారు. అలాగే, విద్యార్థుల్లో ఒత్తిడి లేని అభ్యసన వాతావరణాన్ని కల్పించడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయులకు ఏఐ టూల్స్‌పై శిక్షణ ఇచ్చేందుకు 'ఏఐ సమర్థ్' కార్యక్రమం చేపడుతున్నామని, ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 192 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తామని అధికారులు తెలిపారు.
సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహణ, పదో తరగతి విద్యార్థుల కోసం 'మిషన్ మార్చి–2026'పై కూడా సమావేశంలో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా 125 కేంద్రాల్లో ఆటిజం సెంటర్లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి శ్యామలరావు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, పాఠశాల విద్య మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దీవెన్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అమలుకు లైన్ క్లియర్..

తెలంగాణలో అమలవుతున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ పథకాల అమలును నిలిపివేస్తూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర స్టే ఉత్తర్వులను ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ మంగళవారం రద్దు చేసింది. దీంతో ఈ పథకాల కొనసాగింపునకు మార్గం సుగమమైంది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి 2014 నుంచి ప్రభుత్వం జారీ చేసిన ఎనిమిది జీవోలను సవాలు చేస్తూ విజయ్ గోపాల్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడంతో, విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి పథకాల అమలుపై మధ్యంతర స్టే విధించారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులను సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ, ఈ పథకాలు 2014 నుంచి నిరంతరాయంగా అమలవుతున్నాయని, పిటిషనర్ లబ్ధిదారుడు కానందున ఆయనకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని కోర్టుకు తెలిపారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని, ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలపై దాఖలైన ఇలాంటి వ్యాజ్యాలను డివిజన్ బెంచ్ మాత్రమే విచారించాలని వాదించారు. షాదీ ముబారక్ వంటి పథకాలకు సుప్రీంకోర్టు కూడా గతంలో అనుమతినిచ్చిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అడ్వకేట్ జనరల్ వాదనలతో ఏకీభవించిన డివిజన్ బెంచ్, సింగిల్ జడ్జి ఇచ్చిన స్టే ఉత్తర్వులను ఎత్తివేస్తూ తీర్పునిచ్చింది. హైకోర్టు తాజా నిర్ణయంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలు రాష్ట్రవ్యాప్తంగా యథావిధిగా కొనసాగనుంది.

## పాక్ దుర్బుద్ధి.. మోదీ లేకుండా ఎస్‌సీఓ గ్రూప్ ఫొటో

షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు సందర్భంగా పాకిస్థాన్ మరోసారి వివాదాస్పదంగా వ్యవహరించింది. కిర్గిస్థాన్‌లో జరిగిన సదస్సులో పాల్గొన్న 10 సభ్య దేశాల నాయకులు కలిసి దిగిన గ్రూప్ ఫొటోను పాక్ ప్రధాని కార్యాలయం ఎక్స్‌లో షేర్ చేసింది. అయితే ఆ ఫొటో నుంచి భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు మరికొందరు నేతలను క్రాప్ చేసి తొలగించింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాత్రం దేశాధినేతల మధ్యలో ఉన్నట్లు ఫొటోలో కనిపించారు. అంతేకాకుండా ఎస్‌సీఓ నాయకుల రౌండ్‌టేబుల్ సమావేశానికి సంబంధించిన వీడియోలోనూ మోదీ కనిపించే భాగాన్ని పాక్ ఎడిట్ చేసి తొలగించింది. మోదీ లేని ఆ వీడియోను షెహబాజ్ షరీఫ్ తన అధికారిక ఫేస్‌బుక్ ఖాతాలో షేర్ చేశారు. మరోవైపు ప్రధాని మోదీ మాత్రం సదస్సుకు హాజరైన అన్ని దేశాల అధినేతలు ఉన్న పూర్తి గ్రూప్ ఫొటోను తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. అందులో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా ఉన్నారు. దీంతో పాకిస్థాన్ తీరుపై నెటిజన్లు విమర్శలు చేస్తున్నారు. సదస్సులో ప్రధాని మోదీ పాకిస్థాన్‌పై పరోక్షంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదాన్ని వ్యూహాత్మక సంపదగా ఉపయోగించరాదని స్పష్టం చేశారు. షెహబాజ్ షరీఫ్ సమావేశంలో ఉన్న సమయంలోనే మోదీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## 1,000 దాటిన మరణాలు.. 700 మృతదేహాలు సామూహిక ఖననం

- మొదటి పేజి తరువాయి

వీరిలో 583 మంది విదేశీయులు, 83 మంది భద్రతా సిబ్బంది ఉన్నారు. ఇప్పటివరకు 12 వేల మందిని భద్రతా దళాలు రక్షించినట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు, టిబెట్‌లో 16 మంది ప్రాణాలు కోల్పోగా.. 550 మంది ఆచూకీ లభించలేదని చైనా మీడియా పేర్కొంది.

### 700 మృతదేహాలు ఖననం..

ఆయా ప్రాంతాల్లో వెలికితీసిన మృతదేహాలను దేశవ్యాప్తంగా 21 ఆసుపత్రులకు తరలిస్తున్నారు. గల్లంతైన వారి ఫొటోలు పట్టుకొని బాధిత కుటుంబాలు వైద్య కేంద్రాల వద్ద వేచిచూస్తున్నాయి. మృతదేహాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వాటిని భద్రపరిచేందుకు ఏర్పాట్లు లేక ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. అయితే, అవి గుర్తించలేని స్థితిలో ఉండటం, ఒక్కోచోట కొన్ని శరీర భాగాలు మాత్రమే లభ్యం అవుతుండడంతో అవి ఎవరివనేది నిర్ధరించడం సవాలుగా మారుతోంది. ఇప్పటివరకు వెలికితీసిన మృతదేహాల్లో 60 మాత్రమే సంబంధిత కుటుంబాలకు అందజేయగా.. దాదాపు 700 మృతదేహాల నమూనాలను భద్రపరచిన అనంతరం వాటిని సామూహికంగా ఖననం చేశారు.

### ఆరు రోజుల్లో 100 రెస్క్యూ మిషన్లు.. ఎవరీ ప్రియా అధికారి? రెస్క్యూలో వేలాది మంది..

ప్రస్తుతం నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండగా నదుల్లో నీటి మట్టం పెరుగుతోంది. మరిన్ని వరదలు సంభవించవచ్చనే హెచ్చరికలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాల్లో దాదాపు 21వేల మంది భద్రతా సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమయ్యారు. హెలికాప్టర్ల సాయంతో బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం.. రోడ్లు, వంతెనలు కూలిపోయిన ప్రాంతాల్లోని ప్రజలకు ఆహారం సరఫరా తదితర కార్యక్రమాలు చేపట్టారు.

# ఓపెన్ టెన్త్ రాసుకునే వారికి సదవకాశం



**జి.మాడుగుల. పెన్ పవర్.సెప్టెంబర్ (1)** చదువును మధ్యలోనే నిలిపివేసిన వారికి విద్యను కొనసాగించేందుకు ఓపెన్ టెన్త్ మంచి అవకాశమని మండల విద్యాశాఖ అధికారి బాబురావు అన్నారు. జి.మాడుగులలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఓపెన్ స్కూల్ పదో తరగతి ప్రవేశాలు కొనసాగుతున్నాయని, ఈ నెల 15వ తేదీ వరకు అడ్మిషన్లు పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు. చదువుకునే అవకాశం లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పదో తరగతి విద్యను పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఓపెన్ టెన్త్ ద్వారా చదువు మధ్యలో ఆగిపోయిన వారు తమ విద్యను కొనసాగించడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలను పొందేందుకు మార్గం ఏర్పడుతుందని తెలిపారు. అర్హత ఉన్న వారు గడువు లోపు ప్రవేశాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.నాగరాజు, ఓపెన్ స్కూల్ ఇన్‌చార్జి కె. నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా




# నిత్యావసర ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

**ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలి**
**వాసుపల్లి గణేష్ కుమార్**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 01** :రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయని, ధరల భారంతో సామాన్య ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారిందని విశాఖ దక్షిణ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆరోపించారు. ధరల నియంత్రణలో కూటమి ప్రభుత్వం పూర్తి గా విఫలమైందని విమర్శించారు.పెరిగిన నిత్యావసర వస్తు వుల ధరలను నిరసిస్తూ వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యం లో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద వినూత్న నిరసన కార్య క్రమం నిర్వహించారు. కూరగాయలు, ఆకుకూరలు, కోళ్లతో ప్రదర్శన నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లా డుతూ, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి న కూటమి ప్రభుత్వం ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టిందని ఆరో పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థా యిలో అమలు చేయకపోగా, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని మండిపడ్డారు.పక్క రాష్ట్రం తెలంగాణతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో అనేక నిత్యావస ర వస్తువులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆయన ఆరో పించారు. పప్పు, ఉప్పు, బియ్యం, వంటనూనె, కూరగాయ లు, ఆకుకూరలు, మాంసం తదితర వస్తువుల ధరలు పెరగ డంతో సామాన్య కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోంద న్నారు.ధరల పెరుగుదల కారణంగా ఒక కుటుంబానికి నెలకు సుమారు రూ.12 వేల వరకు అదనపు భారం పడుతోందని




వాసుపల్లి పేర్కొన్నారు. నెలసరి సరుకులు కొనుగోలు చేసేం దుకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, కొన్ని కు టుంబాల్లో నెలవారీ ఆదాయం కంటే ఇంటి ఖర్చులే ఎక్కు వగా ఉన్నాయని అన్నారు.రాష్ట్ర ఆదాయానికి మించి అప్పు లు చేసి ప్రభుత్వం ఖర్చులు నిర్వహిస్తున్న పరిస్థితి సామాన్య ప్రజల జీవితాల్లోనూ కనిపిస్తోందని విమర్శించారు. ప్రజల కష్టాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టించుకోవ డం లేదని ఆరోపించారు. పెరిగిన ధరల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు.రాష్ట్రంలో అత్యవసర పరిస్థితులు నెలకొన్నం దున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చెప్పుకోదగిన స్థాయిలో మేలు జరగలేదని విమర్శించారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలోనే ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్ర మాలు అందాయని పేర్కొన్నారు.నిత్యావసర ధరల పెరుగు దలపై వైసీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న పోరాటం కొనసా గుతుందని, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వాసుపల్లి హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో వైసీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ లింగం శ్రీను, ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేటర్లు కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్, బిపిన్ జైన్, జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షుడు కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. వార్డు అధ్యక్షులు నీలపు సర్వేశ్వరరెడ్డి, దస్మాంతుల మాణిక్యాలరావు, దొడ్డి బాపు ఆనంద్, పిన్నింట్ల రాజారెడ్డి, ఆలుపున కనకరెడ్డి, మహమ్మద్ షకీల్, గురజారపు రవి, ముజీబ్ ఖాన్, కోడిగుడ్ల శ్రీధర్, భీశెట్టి ప్రసాద్, మాజీ కార్పొరేటర్ పచ్చిపల్లి రాము, పద్మనాభ అమ్మాజీ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయ్ డేవిడ్ రాజు, జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు, జిల్లా సెక్రటరీ అభిరెడ్డి ఆదివిష్ణు, రాష్ట్ర నాయకులు లండ రమణ, దశమం తులు చిన్ని, ఈతలపాక విజయభాస్కర్, సలాది భాను, వేలంగిని రావు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు వాసుపల్లి ధనరాజు, సకల భక్తుల ప్రసాద్, వడ్డది దిలీప్‌తో పాటు దక్షిణ నియోజక వర్గానికి చెందిన అనుబంధ సంఘాల ప్రతినిధులు, వార్డు అధ్యక్షులు, మహిళా నాయకులు, వైసీపీ సీనియర్ నాయకు లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్రహారం రైతుల పట్టాల సమస్యపై కదలిక!


పెన్ పవర్
వెబ్‌లైన్ సమస్యతో రైతులు పథకాలకు దూరం.. పరిష్కరించాలని వినతి
epaper.penpower.in | 2026-09-01 | Page: 5
For more details, visit epaper.penpower.in




- వెబ్‌ల్యాండ్‌లో గ్రామ కోడ్ సమస్య పరిష్కారానికి చర్యలు
- తహశీల్దార్ హెచ్.అన్నాజీరావు

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబరు 1**:చిన్న అగ్రహారం, పెద్ద అగ్రహారం గ్రామాల గిరిజన రైతుల పట్టాల సమస్యపై" పెన్ పవర్లో "ప్రచురితమైన కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. వెబ్‌ల్యాండ్‌లో గ్రామ కోడ్ సమస్య కారణంగా రైతుల భూముల వివరాలు నమోదు కాకపోవడంతో ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలకు దూరమవుతున్న పరిస్థితిపై అధికారులు దృష్టి సారించారు. జీకేవీధి మండలంలోని చిన్న, పెద్ద అగ్రహారం గ్రామాల రైతుల పట్టాలకు సంబంధించి వెబ్‌ల్యాండ్‌లో నెలకొన్న సమస్యను పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తహశీల్దార్ అన్నాజీరావు తెలిపారు.గతంలో వెబ్‌ల్యాండ్‌లో జీకేవీధి పంచాయతీ పరిధిలోని జి. అగ్రహారం, దుప్పలవాడ పంచాయతీ పరిధిలోని డి. అగ్రహారం గ్రామాల విలేజ్ కోడ్లు పరస్పరం తప్పుగా అనుసంధానమై ఉన్నట్లు తహశీల్దార్ వివరించారు. దీంతో ఆయా గ్రామాలకు చెందిన రైతుల భూముల వివరాలు వెబ్‌ల్యాండ్‌లో సక్రమంగా నమోదు కావడంలో సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు.విలేజ్ కోడ్లను సరిచేసేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపినట్లు తహశీల్దార్ పేర్కొన్నారు. అక్కడి నుంచి ఈ ప్రతిపాదనలను హెడ్ ఆఫీస్ సీసీఎల్‌ఏ కార్యాలయానికి పంపించి, మార్పులకు అనుమతులు పొందాల్సి ఉంటుందని తెలిపారు.ఇటీవల కలెక్టరేట్ నుంచి సీసీఎల్‌ఏ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపినప్పటికీ, కొన్ని రిమార్క్స్ కోరినట్లు వెల్లడించారు. అవసరమైన వివరాలతో సరిచేసిన రిమార్క్స్‌ను త్వరలో మళ్లీ పంపనున్నట్లు కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు తమకు తెలియజేశారని ఆయన తెలిపారు.విలేజ్ కోడ్ల మార్పునకు సంబంధించి తగిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ స్పష్టం చేశారు. గ్రామ కోడ్ల సమస్య పరిష్కారమైతే వెబ్‌ల్యాండ్‌లో రైతుల భూముల వివరాల నమోదు ప్రక్రియ సక్రమంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.

# సంతబయలు సంతలో మహిళల భద్రత, మాదకద్రవ్యాలపై అవగాహన



**జి.మాడుగుల పెన్ పవర్ సెప్టెంబర్ (1)** సంతబయలు సంతలో జి.మాడుగుల ఎస్ఐ సాయిరాం పడల్ ఆధ్వర్యంలో ప్రజలకు మహిళల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు, ఈవ్‌టీజింగ్, మహిళలను వెంబడించడం వంటి వేధింపులకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.

గంజాయి సాగు, రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేసి సహకరించాలని ప్రజలను కోరారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్ఐ సూచించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**నర్సీపట్నం, పెన్ పవర్ ( సెప్టెంబర్ 01) :**ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నర్సీపట్నం మండలం కొత్త లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే శంకర్రావు లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లను అందజేశారు. గ్రామ సమస్యలు తెలుసుకుంటూ అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించారు. ?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్రావు మాట్లాడుతూ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సమర్థవంతమైన నాయకత్వాన్ని, ప్రజాసేవను చూసి తాము ఎంతో నేర్చుకుంటున్నామని అన్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే ఇలాంటి అనుభవజ్ఞులైన నేతల మార్గదర్శకత్వం యువ ప్రజాప్రతినిధులకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంచి ఆలోచనలు, ఆశయాలు కలిగిన వ్యక్తి అని కొనియాడుతూ ఆయనకు పుట్టినరోజు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీ రామారావు హయాంలో ప్రారంభమైన పింఛన్ల సంక్షేమ సంప్రదాయాన్ని నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరింత పారదర్శకంగా ముందుకు తీసుకెళ్తున్నారని, ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్ అందజేస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 61 లక్షల 92 వేల 396 మంది పింఛన్‌దారులకు నెలకు రూ. 2,694 కోట్లు అందిస్తున్నామని తెలిపారు.



అనకాపల్లి జిల్లాలో 2 లక్షల 50 వేల 725 మందికి నెలకు రూ. 107 కోట్లు, నర్సీపట్నం నియోజకవర్గంలో 41 వేల మందికి రూ. 17.45 కోట్లు, నర్సీపట్నం మండలంలో 5,082 మందికి రూ. 2.15 కోట్లు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే 459 గృహాలున్న కొత్త లక్ష్మీపురం పంచాయతీలో 279 మంది పింఛన్‌దారులకు నెలకు రూ. 11.82 లక్షలు అందజేస్తున్నామని చెప్పారు. వృద్ధులు, ఒంటరి మహిళలకు నెలకు రూ. 4,000, దివ్యాంగులకు రూ. 6,000, మంచానికే పరిమితమైన వారికి మెడికల్ పింఛన్ కింద రూ. 15,000, డయాలసిస్ బాధితులకు రూ. 10,000 చొప్పున అందిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే డయాలసిస్ కేంద్రం కోసం విశాఖపట్నం వెళ్లకుండా నర్సీపట్నంలోనే కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

?నియోజకవర్గంలో అన్ని శాఖల ద్వారా రూ. 532 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని, ఒక్క నర్సీపట్నం మండలంలోనే నరేగా, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్ పనులకు సుమారు రూ. 60 కోట్లు ఖర్చు చేశామని స్పీకర్ తెలిపారు. కొత్త లక్ష్మీపురం పంచాయతీలో సీసీ రోడ్లు, డ్రైన్లకు రూ. 68 లక్షలు, శ్మశానవాటికకు రూ. 10 లక్షలు కేటాయించామని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన పోలవరం – గోదావరి జలాలను తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రేపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించనున్న చారిత్రాత్మక పోలవరం జలహారతి కార్యక్రమానికి నర్సీపట్నం నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, నాయకులు సుకల రమణమ్మ, మండల పార్టీ ప్రెసిడెంట్ అప్పలనాయుడు, లాలం శ్రీరంగ స్వామి, బోలెం చినబాబు, రాజమల్లు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఐదు నెలలుగా అందని సదరం ధ్రువీకరణ పత్రాలు

- పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న దివ్యాంగులు.. సదరం వెబ్‌సైట్ అందుబాటులో లేక ఆందోళన
- ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి

**పాయకరావుపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 1:** సదరం ధ్రువీకరణ పత్రాల కోసం దివ్యాంగులు నెలల తరబడి ఎదురుచూస్తున్నా సమస్య పరిష్కారం కాకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి నెలలో నిర్వహించిన ప్రత్యేక సదరం కార్యక్రమంలో నక్కపల్లి, అనకాపల్లి, నర్సీపట్నం తదితర ప్రాంతాలకు చెందిన పలువురు దివ్యాంగులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

ప్రభుత్వం అందిస్తున్న దివ్యాంగుల పింఛన్ కోసం సదరం ధ్రువీకరణ పత్రాలు అవసరం కావడంతో, పరీక్షలు పూర్తయిన అనంతరం సర్టిఫికెట్లు అందుతాయని ఆశించిన బాధితులకు నిరాశే ఎదురైంది. మార్చి నెలలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు సదరం ధ్రువీకరణ పత్రాలు అందలేదని వారు వాపోతున్నారు.

ఇదిలా ఉండగా సదరం వెబ్‌సైట్ సక్రమంగా అందుబాటులో లేకపోవడంతో ధ్రువీకరణ పత్రాల ప్రక్రియ ముందుకు సాగడం లేదని దివ్యాంగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్చి నెలలో దరఖాస్తు చేసుకున్న వారికే ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోతే, జూలై, ఆగస్టు నెలల్లో దరఖాస్తు చేసుకున్న వారి పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

దివ్యాంగులకు ప్రభుత్వం అందించాల్సిన పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలు సదరం ధ్రువీకరణ పత్రాలపై ఆధారపడి ఉన్నందున, సర్టిఫికెట్ల జారీలో జరుగుతున్న జాప్యం తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని బాధితులు పేర్కొంటున్నారు. దివ్యాంగుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని అవలంబించడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో నిర్వహించనున్న జలహారతి కార్యక్రమానికి హాజరుకానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లి, సదరం ధ్రువీకరణ పత్రాల జారీలో ఉన్న జాప్యాన్ని తక్షణమే పరిష్కరించాలని దివ్యాంగులు విజ్ఞప్తి చేస్తున్నారు. తమకు సర్టిఫికెట్లు మంజూరు చేసి, పెన్షన్లు పొందేందుకు అవకాశం కల్పించాలని వారు కోరుతున్నారు.




## అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందిస్తాం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. సెప్టెంబర్ 1:** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం సంతబొమ్మాళి మండలం ఇజ్జువరం గ్రామంలో నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా మంత్రి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ఎన్ఎంబీటీ రోడ్డు వరకు జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు ద్వారా 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రహదారులు, ప్రొటెక్షన్ వాల్, కాలువలు, పైపుల కల్వర్టు నిర్మాణాలను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈ నెల నుంచి భర్తను కోల్పోయిన వితంతువులు, వికలాంగులు, గత ప్రభుత్వ హయాంలో పింఛన్లు తొలగించబడిన పింఛనుదారులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి అర్హత మేరకు అక్టోబర్ నెల నుంచి కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని మంత్రి వెల్లడించారు.

## అక్షరాస్యతతోనే సంపూర్ణ అభివృద్ధి




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. సెప్టెంబర్ 1:**
జిల్లాలో ప్రతి ఒక్కరూ చదువుకుని అక్షరాస్యులుగా మారినప్పుడే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని వయోజన విద్యాశాఖ ఉప సంచాలకులు ముద్దాడ వెంకటరమణ అన్నారు. శ్రీకాకుళం మండలం వప్పంగి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి నిర్వహించిన అక్షరాస్యతా పక్షోత్సవాల తొలి రోజు కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. అక్షర ఆంధ్ర ద్వారా జిల్లాలో సాధించిన ప్రగతిని వివరించిన ఆయన, నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన మానవహారం, అవగాహనా ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. కార్యక్రమంలో పర్యవేక్షకులు అశోక్, సురేష్, వెంకటేష్, మూర్తి, భుజంగరావు, విఆర్వో డి. వరలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ అప్పన్నమ్మ పాల్గొన్నారు.

## రహదారి కోసం గిరిజనులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ పార్వతీపురం మన్యం జిల్లా. సెప్టెంబర్ 1:**
పార్వతీపురం మన్యం జిల్లాలో రహదారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ జరడ పంచాయతీ పరిధిలోని గిరిజనులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన చేపట్టారు. జరడ, గెడ్డగూడ, ములుగూడ, గుమ్మిడిగూడ, పొడిదాం, పట్టాయిగెడ్డ, కంబమానుగూడ గ్రామాల ప్రజలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. తమ రహదారి సమస్యపై ఐటిడిఎ పీఓ, జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వినతులు ఇచ్చినా స్పందన లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రహదారి మంజూరు చేసి తమ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానిక ఎన్నికలను బహిష్కరిస్తామని గిరిజనులు హెచ్చరించారు

## అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటికి వెళ్ళి అందిస్తున్నాం... ఎమ్మెల్యే కూన రవికుమార్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. సెప్టెంబర్ 1:** ఆముదాలవలస మండలం దన్నానపేట గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆమదాలవలస శాసనసభ్యులు మరియు రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఇతర లబ్ధిదారులకు పెన్షన్లను ఎమ్మెల్యే రవికుమార్ స్వయంగా ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులెవరూ ప్రభుత్వ పథకాలకు దూరం కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని శేఖర్, అన్నేపు భాస్కర్ రావు, ఎంపిటిసి గొర్లె సూర్యం స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతియుత నిరసనను అడ్డుకోవడం హాస్య స్పదంగా ఉంది.

### ఎమ్మెల్యే అరెస్ట్ ను ఖండించిన చింతపల్లి వైసీపీ నేతలు.




**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 1.** గిరిజన విద్యార్థుల తరుపున శాంతియుతంగా నిరసన చేపట్టే కార్యక్రమానికి వెళుతున్న ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజును అడ్డుకోవడం సరికాదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం. చేశారు. మారికవలస గురుకుల పాఠశాలను అక్కడే కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపేందుకు విశాఖ జిల్లా మారికవలసకు వెళుతున్న పాడేరు ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ని చోడవరంలో పోలీసులు అదుపులోకి తీసుకోవడం దారుణమైన చర్య అని చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపీపీ కే. అనూషాదేవి, ఎస్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జల్లి సుధాకర్, మాజీ మండల అధ్యక్షుడు మోరి రవి, వైసీపీ చింతపల్లి మండల అధ్యక్షుడు పాంగి గణబాబు ఖండించారు.

ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ శాంతియుతంగా పోరాటం చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు మద్దతుగా వెళ్తున్న ఎమ్మెల్యేను అడ్డుకోవడం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని అన్నారు. ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి విద్యార్థులకు న్యాయం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గిరిజనులతో ఉద్యమం ఉధృతమవుతుందని హెచ్చరించారు.

## డిజిటల్ కాలంలో డిజిటల్ పేమెంట్ పై కాలయాపన ఎందుకో..?

### ఆన్లైన్ చెల్లింపులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న వినియోగదారులు.



**హుకుంపేట పెన్ పవర్ సెప్టెంబర్ 1 :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రంలో జిసిసి మరియు హెచ్పీ సంయుక్తంగా పెట్రోల్ బంకును నిర్వహిస్తున్నారు అయితే ఇక్కడ ఫోన్ పే ఏటీఎం కార్డు చెల్లింపు లేకపోవడం పెట్రోల్ డీజిల్ వినియోగదారులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. డిజిటల్ కాలంలో నేడు ప్రతి ఒక్కరు గూగుల్ పే ఫోన్ పే వంటి యూపీఐ చెల్లింపులు మాత్రమే చేస్తున్నారు. అంతేకాక చిల్లర కోసం తీవ్ర ఇబ్బంది కూడా పడుతున్నారు అలాంటి సమయంలో పెట్రోల్ బంకులో. ఆన్లైన్ చెల్లింపు లేకపోవడం బాధాకరమని చెప్పుకోవాలి. ఫోన్‌పే సదుపాయం లేకపోవడం వాహనదారులకు తీరని ఇబ్బంగా ఉంది.

హుకుంపేట జీసీసీ పెట్రోల్ బంకుపై వాహనదారుల ఆగ్రహం ఆన్‌లైన్ పేమెంట్ సదుపాయం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ హుకుంపేటలోని జీసీసీ పెట్రోల్ బంకులో ఫోన్‌పే క్యూఆర్ కోడ్‌తో ఆన్‌లైన్ పేమెంట్ సదుపాయం లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుత కాలంలో నగదు రహిత లావాదేవీలు విస్తృతంగా జరుగుతున్నప్పటికీ, పెట్రోల్ బంకులో డిజిటల్ చెల్లింపుల సదుపాయం అందుబాటులో లేకపోవడంపై వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

అత్యవసరంగా పెట్రోల్, డీజిల్ అవసరమైన సమయంలో చేతిలో నగదు లేకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులకు ఈ సమస్య మరింత ఇబ్బందికరంగా మారుతోందని తెలిపారు.

డిజిటల్ చెల్లింపులు అందుబాటులో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో జీసీసీ వంటి ప్రభుత్వ ఆధ్వర్యంలోని పెట్రోల్ బంకులో ఫోన్‌పే యూపీఐ సదుపాయం లేకపోవడం ఏమిటని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి, బంకులో ఫోన్‌పే క్యూఆర్ కోడ్‌తో పాటు అన్ని యూపీఐ ఆన్‌లైన్ పేమెంట్ సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

నగదు లేకపోతే ఇంధనం రాదా

వాహనదారులకు సౌకర్యం కల్పించాల్సిన పెట్రోల్ బంకులోనే చెల్లింపుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అధికారులు ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారా లేక ఫోన్‌పే సదుపాయం కోసం ఇంకెంత కాలం వేచి చూడాల్సి వస్తుందో చూడాలి.

## మహానేత వైయస్సార్ కి ఘన నివాళి అర్పిద్దాం...!

- వైయస్సార్ అభిమానులు తరలి రండి వైఎస్ఆర్సిపి. హుకుంపేట మండల అధ్యక్షుడు పాంగి అనిల్



**హుకుంపేట పెన్ పవర్ సెప్టెంబర్ 1 :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రంలో నేడు వైఎస్సార్ వర్ధంతికి ఘన నివాళులు అర్పిద్దాం హుకుంపేట మండల కేంద్రం లో భారీగా తరలిరండి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమానికి వైసీపీ శ్రేణులకు ఇదే మా ఆహ్వానం

సెప్టెంబర్ 02 బుధవారం పేదల సంక్షేమమే ధ్యేయంగా. రైతుల అభివృద్ధే లక్ష్యంగా. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా హుకుంపేట మండల వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించేందుకు కార్యక్రమం నిర్వహించనున్నారు.హుకుంపేటమండల వైసీపీ అధ్యక్షుడు పాంగి అనిల్ పిలుపును ఇచ్చారు

హుకుంపేట మండల వైసీపీ కార్యాలయం నుంచి పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు

కార్యకర్తలు వైఎస్సార్ అభిమానులుఅందరూ కలిసి ర్యాలీగా మండల కేంద్రంలోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి, కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులు అర్పించనున్నారు

వైఎస్సార్‌ను అభిమానించే ప్రతి గుండె ఒక్కటవ్వాలి.వైఎస్సార్ ఆశయాలను గుర్తు చేసుకుంటూ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి హుకుంపేట మండల వైసీపీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హుకుంపేట మండల వైసీపీ అధ్యక్షుడు పాంగి అనిల్ పిలుపునిచ్చారు

# టిడిపి ఇది మంచి ప్రభుత్వం మాకు నమ్మకం ఉంది..

### ఐదు గ్రామాల నుంచి దాదాపు 100 మందికి పైగా వైసిపి నేతలు టిడిపిలో చేరిక

### కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన డా సియ్యారి దొన్ను దొర



**హుకుంపేట పెన్ పవర్ సెప్టెంబర్ 1 :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం కూటమి ప్రభుత్వ పాలనకు మెచ్చి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు వరుసగా జరుగుతున్నాయి. తాజాగా హుకుంపేట మండలం తీగలవలస పంచాయతీ పరిధిలోని ఐదు గ్రామాలకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాదాపు 100 మందికి పైగా మంగళవారం పసుపు తీర్థం తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర వారందరికీ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షులు శతక బొంజు బాబు, తెలుగు యువత అధ్యక్షులు సిదరి లక్ష్మణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు బోయిని మోహన్ రావు ఆధ్వర్యంలో వోల్ బేడా, అంభ వాడ, పనస బంధ, తీగల వలస, ఆమూరు గ్రామాలకు చెందిన సుమారు100 మంది కార్యకర్తలు వైసిపి ను వీడి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని దొన్ను కు వివరించారు. ముఖ్యంగా ఆ గ్రామాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, సిసి రోడ్లు, అంగన్వాడీ కేంద్రం, కమ్యూనిటీ భవనాలు, మరుగుదొడ్లు, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. వీటిపై దొన్ను దొర వెంటనే స్పందించి ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఐదు గ్రామాల ప్రజలు అడిగిన సిసి రోడ్లు గాని , తాగినీటి సమస్యను పరిష్కరించడం గాని, అంగన్వాడి కేంద్ర నిర్మాణం గానీ, కమ్యూనిటీ భవనం ఏర్పాటు గాని మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం గానీ వంటి ప్రతి సమస్యను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు . ఈ సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చాలా క్రమశిక్షణ కలిగిన ఏకైక ప్రాంతీయ పార్టీ అన్నారు. ఈ పార్టీలో సభ్యునిగా ఉండడమే ఒక గొప్ప అదృష్టంగా భావించాలన్నారు. శ్రమించే కార్యకర్తలకు ఎప్పుడు కూడా భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. పార్టీ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని స్థానిక ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పని చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

# ఎంఎస్ఎంఈల పటిష్టతతోనే 2047 లక్ష్యాలు సాధ్యం



- స్థానిక పరిశ్రమలను అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానమే ప్రభుత్వ లక్ష్యం
- ఏపీలో ఎంఎస్ఎంఈలకు అనుకూల వాతావరణం
- ఎస్ఐసిసిఐ 116వ వార్షిక సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం / అమరావతి, సెప్టెంబర్ 1 :** ఎంఎస్ఎంఈల పటిష్టతతోనే 2047 లక్ష్యాలు సాధ్యమవుతాయని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం దక్షిణ భారత చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎస్ఐసిసిఐ) 116వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) చెన్నైలోని హోటల్ లీలా ప్యాలెస్‌లో ఘనంగా జరిగింది. దక్షిణ భారతదేశంలో వ్యాపార, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు ఈ సమావేశంలో చర్చలు జరిపారు.

సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొండపల్లి మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలను, యువతను ప్రోత్సహించడం ద్వారానే సమగ్ర ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకు ప్రభుత్వం, పారిశ్రామిక వర్గాలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని మంత్రి పిలుపుఇచ్చారు. పారిశ్రామిక పార్కులు, ఉమ్మడి వసతులు, ఆర్థికసాయంతో ఏపీలో ఎంఎస్ఎంఈలకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇండియా–ఈయూ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ (ఎఫ్‌టీఏ), ఎన్ఆర్ఐ వర్గాల సహకారంతో స్థానిక పరిశ్రమలను అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

ఎస్ఐసిసిఐ అధ్యక్షుడు అరుణ్ అలగప్పన్ మాట్లాడుతూ 2047 నాటి భారత వికాస లక్ష్యాలు చిన్న తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ప్రగతిపైనే ఆధారపడి ఉన్నాయని.. తమిళనాడు సాధించాలనుకుంటున్న ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ, ఆంధ్రప్రదేశ్ నిర్దేశించుకున్న 'స్వర్ణాంధ్ర ఏ2047' లక్ష్యాల సాధనలో చిన్న పరిశ్రమలే కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అనంతరం విద్యా రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మద్రాస్ యూనివర్సిటీ, అన్నామలై యూనివర్సిటీ, లయోలా ఇన్‌స్టిట్యూట్, త్యాగరాజ కాలేజ్, భారతిదాసన్ యూనివర్సిటీ విద్యార్థులకు మంత్రి పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం ఎస్ఐసిసిఐ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వి.ఎన్. శివ శంకర్ ధన్యవాద సమర్పణతో ముగిసింది.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## అవ్వ, తాతల ముఖాల్లో చిరునవ్వులు చూస్తున్న ఎం. వి.వి...!

- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్" ఎం వివి ప్రసాద్"



**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 1:**ప్రతి నెల ఒకటో తేదీ వచ్చిందంటే అవ్వ తాతల ముఖాలు చిరునవ్వులతో నిండిపోతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి, మాజీ జిసిసి చైర్మన్ ఎం. వి.వి ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలో గదబ పాలెం పంచాయితీ రామన్నపాలెం, గదబ పాలెం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ల దారులతో ఆప్యాయంగా పలకరిస్తూ మాట్లాడుతూ వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతినెల 1వ తేదీనే పెన్షన్లు అందిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. గత ఎన్నికల్లో వెయ్యి రూపాయలు పెంచేందుకు ఐదు సంవత్సరాలు పట్టిందని కానీ నారా చంద్రబాబు నాయుడు దద్దెనెక్కిన నెల నుండే వెయ్యి రూపాయలు పెంచి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడంతో అవ్వ, తాతలు వికలాంగులు, వితంతువులు, సంబర పడుతున్నారని అన్నారు. అలాగే మండల అభివృద్ధి అధికారి జె డి వి ప్రసాద్ రాజేంద్రపాలెం పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు.

## వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి...!

- అసాంఘిక కార్యక్రమాలు అరికట్టేందుకే వాహన తనిఖీలు...!
- కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్" బి శ్రీనివాసరావు,"



**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 1:** అసాంఘిక కార్యక్రమాలు అరికట్టేందుకు అక్రమ రవాణా ను నివారించేందుకు ఈ ఊహన తనిఖీలు నిత్యం చేపట్టడం జరుగుతుందని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మండలంలో డౌనూరులో చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ... వాహనదారులు ప్రయాణించేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్టు ,లైసెన్స్, అన్ని రికార్డులతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రయాణాలు కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు. అలాగే నిర్లక్ష్య డ్రైవింగ్ తో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలు బారిన పడకుండా తమ ప్రాణాలను కాపాడుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే అక్రమ గంజాయి రవాణా అక్రమ మద్యం ఇతర అసాంఘిక కార్యక్రమాలకు అరికట్టేందుకే ఈ వాహన తనిఖీలు క్షుణ్ణంగా చేపట్టడం జరిగిందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు వాహనాలు అక్రమ రమానాపై ప్రత్యేక నిగ కొనసాగిస్తున్నట్లు తెలిపారు ప్రజల్లో భద్రతను కాపాడడం రోడ్డు ప్రమాదాలు నివారించడం అక్రమ రవాణా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడం లక్ష్యంగా ఈ వాహన తనిఖీలు నిరంతరం కొనసాగిస్తున్నట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు

## పోషణతోనే పసిప్రాణాల బంగారు భవిత



- రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తున్న కేజీహెచ్ ఎన్ఆర్సీ


**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 01 :** కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్) చిన్నపిల్లల విభాగం ఆధ్వ ర్యంలోని న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్ (ఎన్ఆర్సీ)లో పోషణ్ అభియాన్ వారోత్సవాలు మంగళవారం ప్రారంభమ య్యాయి. పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించడం, తల్లి దండ్రుల్లో పోషణపై అవగాహన పెంపొందించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమానికి డిప్యూటీ కలెక్టర్, కేజీహెచ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ రమణ, డీఎంహెచ్‌వో డా. పి. జగదీశ్వర్ రావు, కేజీహెచ్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డా. చంద్రశేఖర్ నాయుడు, చిన్నపిల్లల విభాగాధిపతి ప్రొఫెసర్ డా. బి.ఎస్. చక్రవర్తి, ప్రొఫెసర్ డా. చౌదరి బాబు తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ, కేజీహెచ్ ఎన్ఆర్సీ రాష్ట్రంలోనే ముందంజలో కొనసాగుతోందని, వివిధ విభాగాల సమన్వయంతో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తు న్న సిబ్బందిని అభినందించారు. డీఎంహెచ్‌వో డా. జగదీశ్వర్ రావు మాట్లాడుతూ, పిల్లల పోషణపై తల్లుల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయని అన్నారు. గత మూడేళ్లుగా ఎన్ఆర్సీని బలోపేతం చేసేందుకు చిన్నపిల్లల విభాగం చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.ప్రొఫెసర్ డా. బి.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ, గర్భధారణ నుంచి బిడ్డకు రెండేళ్లు పూర్తయ్యే వరకు ఉండే తొలి 1000 రోజులు అత్యంత కీలకమైనవని తెలిపారు. ఈ దశలో ఆహార వైవిధ్యంతో పాటు తగిన కేలరీలు, ప్రొటీన్లు, విటమిన్లు, సూక్ష్మపోషకాలు అందించడం ద్వారా పిల్లల సంపూర్ణ ఎదుగుదలకు బలమైన పునాది వేయవచ్చని పేర్కొన్నారు.కేజీహెచ్ ఎన్ఆర్సీకి అవసరమైన ఆహారం, పరిపాలనాపరమైన సహకారాన్ని నిరంతరం అందిస్తున్నామని ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డా. చంద్రశేఖర్ నాయుడు తెలిపారు.కార్యక్రమానికి నోడల్ అధికారిగా పీడియాట్రిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. అర్చన వ్యవహరిం చగా, అసోసియేట్ ప్రొఫెసర్ డా. సందీప్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. డా. తాతం నాయుడు, డా. రమ్య, ఎన్ఆర్ సీ వైద్యాధికారులు డా. మాధవి, డా. వినీల, సిబ్బంది, వైద్య విద్యార్థులు, స్టాఫ్ నర్సులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోషణ్ అభియాన్ వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల పాటు ఆహార వైవిధ్యం, తొలి 1000 రోజులలో పోషణ, సమ తుల ఆహారం, పిల్లల్లో పోషకాహార లోప నివారణ తదితర అంశాలపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల జాబితా ప్రదర్శన

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,సెప్టెంబరు 1:**జీకేవీధి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేయనున్న అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల ఎంపిక జాబితాను అధికారులు సిద్ధం చేశారు. మంగళవారం జీకేవీధి ఎంఈఓ కార్యాలయ నోటీసు బోర్డుపై జాబితాను ప్రదర్శించారు. మండలంలోని 16 పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు మొత్తం 72 మంది అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. జాబితా అందుబాటులోకి రావడంతో ఎంపికైన అభ్యర్థులు తమ పేర్లను పరిశీలించేందుకు ఎంఈఓ కార్యాలయానికి తరలివచ్చారు. ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే నియామక పత్రాలు అందజేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.



## పోలీసులు అక్రమ అరెస్టులు ఆపాలి...!



- మారికవలస గురుకుల పాఠశాలను కొనసాగించాలి...!
- కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్

**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 1:**విశాఖ పట్నం శివారు మారికవలస లో ఉన్న గురుకుల పాఠశాలలో సుమారుగా 500 మంది ప్రతిభావంతులైన గిరిజన విద్యార్థులు ఉండగా అకడమిక్ ఇయర్ మధ్యలో గిరిజన సంక్షేమ శాఖ వివాదాస్పద నిర్ణయం తీసుకోవడం తప్పుడు నిర్ణయం అని, ఉన్నత చదువుల కోసం విద్యార్థులు కోటి ఆశలతో గురుకులంలో సీట్లు సంపాదించుకొని సక్రమంగా చదువుకుంటే గురుకుల పాఠశాల ప్రాంగణాన్ని విద్యార్థులను అర్ధరాత్రి వేళ ఆఘ మేఘాలు మీద అల్లూరి సీతారామరాజు జిల్లాకి తరలించడం చాలా బాధాకరమని కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ అన్నారు. ఈ విషయంపై గత కొద్ది రోజుల నుంచి విద్యార్థుల తల్లిదండ్రులు చేస్తున్న శాంతియుత ధర్నాకు వైఎస్ఆర్ పార్టీ ప్రజాప్రతినిధులు సంఘీభావం తెలుపుతుంటే వారిని అక్రమంగా అరెస్టులు చేయడం అన్యాయమని అన్నారు. ఈ అక్రమ అరెస్టుల లో గిరిజన ప్రజా ప్రతినిధులు కుంభ రవిబాబు గారు, మత్స్యరాస విశ్వేశ్వర రాజు, జల్లిపల్లి సుభద్ర, పాముల పుష్పశ్రీవాణి, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, పసుపులేటి బాలరాజు, స్వాతి రాణి తదితరులు ఉన్నారని అన్నారు. గురుకుల పాఠశాలను తీసివేసి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వెనుక ప్రభుత్వ పెద్దల దురుద్దేశ ఆలోచనలు ఉన్నాయని కోట్లాది రూపాయలు విలువ చేసే గురుకులం భూములను ప్రైవేట్ వ్యక్తులకు దార దత్తం చేయడానికే ప్రయత్నం అని, ఈ నెల 29న సి.ఎం చంద్రబాబు అరకు రావడంతో గిరిజన సంఘాలు, ప్రతిపక్ష పార్టీ నేతలు ఆందోళన చేస్తారనే భావంతో అధికార యంత్రాగం నిరసనలు వేడి తగ్గించేందుకు ప్రయత్నంలో భాగంగా మారికవలస గురుకులం కొనసాగుతుందని రాత్రికి రాత్రే కొంతమంది విద్యార్థులను పాఠశాలకు తరలించారు. తరువాత అధికారులు ప్లేట్ ఫిరాయించి విద్యార్థులను అల్లూరి సీతారామరాజు జిల్లా కు తరలించడం ఏంటని ఎంపీపీ రమేష్ ప్రశ్నించారు. ఈ విషయంపై మొదటి నుంచి వైఎస్ఆర్ పార్టీ పూర్తిగా విద్యార్థుల తల్లిదండ్రులకు అండగా పూర్తి సంపూర్ణ సంఘీభావం తెలుపుతుందని స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ కొనసాగించాలని రోడ్డెక్కిన మాజీ మంత్రులను ఎమ్మెల్యే లను అక్రమంగా చేస్తున్న అరెస్టులు దక్షిణమే ఆపి మారిపోవలస గురుకుల పాఠశాలను కొనిగించాలని ఎంపీపీ రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సంఘాల నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మనమందరం కలిసి గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దాం.!

- చైతన్యం 2026 కొత్త జీవితానికి తొలి అడుగు.
- కార్యక్రమం నిర్వహించిన ఎస్పీ అమిత్ బర్ధార్



**హుకుంపేట సెప్టెంబర్ 1 పెన్ పవర్** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం జీకేమండ గంజాయి రహిత సమాజం కోసం గడికించుమండలో అవగాహన కార్యక్రమం

అల్లూరు జిల్లా హుకుంపేట మండలం గడికించుమండ గ్రామంలో చైతన్యం 2026 గంజాయి రహిత సమాజం కార్యక్రమంలో భాగంగా గంజాయి, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై యువత, గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

స్థానిక సీఐ, విజయ్ కుమార్, ఎస్సై,దుర్గాప్రసాద్,ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ, అమిత్ బర్దర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యువతను క్రీడల వైపు ప్రోత్సహించడంలో భాగంగా వాలీబాల్ కిట్లను జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ చేతుల మీదుగా యువతకు అందజేశారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని అధికారులు సూచించారు.

అనంతరం హరితాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అధికారులు సూచించారు.

గంజాయి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

చైతన్యంతో మార్పు.. క్రీడలతో యువతకు కొత్త దిశ. పచ్చదనంతో సమాజానికి కొత్త ఊపిరి.. గంజాయి రహిత సమాజమే లక్ష్యం అనే సందేశంతో కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక సర్పంచులు గ్రామపెద్దలు యువత, పోలీస్ సిబ్బంది భారీ ఎత్తున పాల్గొన్నారు

## గంజాయికి స్వస్తి.. ప్రత్యామ్నాయ పంటలే మేలు



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,సెప్టెంబరు 1:**

గంజాయి సాగుకు దూరంగా ఉండి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జీకేవీధి ఎస్సై సురేశ్ సూచించారు. మంగళవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో నిర్వహించిన రాయితీపై రాజ్మా విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గంజాయి సాగు వల్ల కలిగే అనర్థాలను రైతులు, యువత గుర్తించాలని ఎస్సై కోరారు. గంజాయికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం అందిస్తున్న వివిధ పంటల విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులకు ఆదాయం లభించడంతో పాటు ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు అందే అవకాశం ఉందన్నారు. గంజాయి సాగును విడనాడి చట్టబద్ధమైన, లాభదాయకమైన పంటల వైపు రైతులు మళ్లాలని ఆయన కోరారు.

## శాంతియుత నిరసనకు మద్దతిస్తే అరెస్టులా?

* మారికవలస గురుకులం తరలింపు నిలిపివేయాలని డిమాండ్



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,సెప్టెంబరు 1:**మారికవలస గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు చేపట్టిన నిరసనకు మద్దతుగా పాల్గొన్న నాయకులను పోలీసులు అరెస్టు చేయడం సరికాదని జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నాయకులపై అక్రమ అరెస్టులకు పాల్పడటం మానుకోవాలని ఆమె ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.మారికవలస గిరిజన గురుకుల పాఠశాల తరలింపును వ్యతిరేకిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు చేపట్టిన ఆందోళనకు పాడేరు ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజుతో పాటు ఎమ్మెల్సీ, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు పలువురు నాయకులను అదుపులోకి తీసుకున్నారని ఆమె పేర్కొన్నారు.తాను కూడా నిరసన కార్యక్రమంలో పాల్గొనగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని, అనంతరం విడిచిపెట్టారని ఎంపీపీ తెలిపారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మారికవలస గిరిజన గురుకుల పాఠశాలను తరలించవద్దని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాల తరలింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకుని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆందోళనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

## 90 శాతం రాయితీపై రాజ్‌మా విత్తనాల పంపిణీ

గిరిరైతులు సద్వినియోగం చేసుకోవాలి



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,సెప్టెంబరు 1:** గిరిజన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాజ్‌మా విత్తనాల రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కూటమి నాయకులు కోరారు. మండల కేంద్రంలోని వ్యవసాయ కేంద్రంలో మంగళవారం 90 శాతం రాయితీపై రాజ్‌మా విత్తనాలను అర్హులైన గిరిజన రైతులకు పంపిణీ చేశారు.మండల వ్యవసాయ అధికారి సురేష్ పర్యవేక్షణలో కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించారు. మన్యంలో ముందస్తు రబీ పంటగా రాజ్‌మాకు ప్రాధాన్యత ఉందని, రైతులు సకాలంలో విత్తనాలు నాటుకుని అధిక దిగుబడులు సాధించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సురేష్‌తో పాటు కూటమి నాయకులు, ఎంపీటీసీ నాగమణి, శేఖర్, కొండలరావు, బాలరాజు, నళిని తదితరులు పాల్గొని రైతులకు విత్తన బస్తాలు అందజేశారు. విత్తనాలు సకాలంలో అందడంపై గిరిరైతులు హర్షం వ్యక్తం చేశారు.

## రావిమాను పాకలులో వైసీపీ ఆత్మీయ సమావేశం

* స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబరు 1:**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే కార్యక్రమంలో భాగంగా రింతాడ పంచాయతీ పరిధిలోని రావిమాను పాకలు గ్రామంలో మంగళవారం వైసీపీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పంచాయతీ వైసీపీ పార్టీ అధ్యక్షులు సోబోయ్ రామమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఎన్నికల సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధిష్టానం ఎవరిని అభ్యర్థిగా ఖరారు చేసినా, పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, మండల సోషల్ మీడియా అధ్యక్షులు పాతూను లక్ష్మణ్, క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు గెమ్మెల కోటి బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.అలాగే వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. ఎన్నికల్లో ఐక్యతతో ముందుకు సాగి పార్టీ అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

# అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అరెస్ట్ - విడుదల




**మారికవలస పాఠశాల వ్యవహారంలో ప్రభుత్వ తీరు దారుణం.**

**గిరిజన నాయకుల అరెస్టులు ఖండిస్తున్నాం.**

**అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ.**

**అరకులోయ పెన్ పవర్ సెప్టెంబరు 01:**ఉమ్మడి విశాఖపట్నం జిల్లా, మారికవలస పాఠశాల వ్యవహారంలో అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణను తన అనుచరులను అరకువేలీ పోలీసులు అరెస్టు చేసి మధ్యాహ్నానికి విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. మంగళవారం స్టేషన్ నుంచి విడుదలైన అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారికవలస విద్యార్థుల తల్లిదండ్రుల న్యాయం పోరాటంలో సంఘీభావం తెలుపుటకు వెళుతుండగా పోలీసులు అరెస్టు చేశారని, ప్రభుత్వం, పోలీస్ అధికారులు బాధ్యతరహితంగా వ్యవహరిస్తున్నారని సమస్యను పరిష్కరించకుండా గిరిజన నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం దుర్మార్గమనీ, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. గిరిజనుల గొంతును అణచివేయడానికి పోలీసులను ప్రభుత్వం ప్రయోగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మారికవలస పాఠశాల విషయంలో సమస్య ప్రజలకు తెలియజేసి, స్థానిక గిరిజన ప్రజలు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన నాయకులతో చర్చించి పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందనీ, అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అన్నారు. గిరిజనులను నిర్బంధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఈ పరిణామాలకు కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణతో అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచ్, మండల ఫోరమ్ అధ్యక్షులు పాడి రమేష్, డుంబ్రిగుడ మండల ఎంపీపీ బాక సింహాచలం, డుంబ్రిగుడ జడ్పీటీసీ చాటరీ కృష్ణారావు, లోతేరు మాజీ సర్పంచ్ గూబయి శ్రీరాములు, డుంబ్రీగూడ వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్, గుంటసీమ మాజీ సర్పంచ్ గుమ్మ నాగేష్, జేసీఎస్ చైర్మన్ వైస్సార్సీపీ డుంబ్రిగుడ కిల్లో మోహన్, బీఎస్ఎన్ఎల్ మాజీ డైరెక్టర్ శెట్టి వెంకట్రావు, ప్రముఖ న్యాయవాది బీసీ సెల్ జిల్లా ప్రెసిడెంట్ మురళీమోహన్, వైస్సార్సీపీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ కిరణ్, భస్కీ వైస్ ప్రెసిడెంట్ రామచంద్ర తదితరులు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. అరకువేలీ పోలీస్ స్టేషన్ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తన సహచారులతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## గిరిజన విద్యార్థుల విషయంలో కూటమి ప్రభుత్వ వైఖరి దారుణం

### మారికవలస గురుకుల పాఠశాల తరలింపుపై వైసీపీ నేతల ఆగ్రహం



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబరు 1**:గిరిజన విద్యార్థుల విద్యా హక్కులను కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని గూడెం కొత్తవీధి మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మారికవలస గిరిజన గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు పేరుతో ఇతర ప్రాంతాలకు తరలించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికే పాఠశాలలో చదువుతున్న వందలాది మంది గిరిజన విద్యార్థులను అర్ధరాత్రి వేళల్లో తరలించేందుకు ప్రయత్నించడం సరికాదని, విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన ప్రభుత్వం, వారి విద్యకు ఆటంకం కలిగించే చర్యలకు పాల్పడటం సరికాదని విమర్శించారు.

**కో-ఎడ్యుకేషన్ నిర్ణయంపై అభ్యంతరం**

మారికవలసలోని ఎస్ఓఈ గిరిజన బాలికల పాఠశాల ఆవరణలోనే బాలురను కూడా ఉంచి కో-ఎడ్యుకేషన్ విధానాన్ని అమలు చేయాలన్న నిర్ణయం పట్ల నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికే మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు ఉన్న పాఠశాలలో బాలికల భద్రత, వసతి, గోప్యత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలను పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు.

**ప్రశ్నించిన వారిని అణచివేయడం సరికాదు**

గిరిజన విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యలపై ప్రశ్నించేందుకు వచ్చిన ఆదివాసీ సంఘాల నాయకులు, తల్లిదండ్రులను పోలీసులు అడ్డుకోవడం, కొందరు నాయకులను గృహ నిర్బంధం చేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు విమర్శించారు. ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఆందోళనలను అణచివేయడం ద్వారా సమస్య పరిష్కారం కాదని అన్నారు.మారికవలస జాతీయ రహదారిపై జరిగిన నిరసనలతో ఉద్రిక్త వాతావరణం నెలకొనడం ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థుల విద్య, భద్రత, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులతో చర్చించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వైసీపీ పంచాయతీరాజ్ రాష్ట్ర విభాగ సభ్యుడు బొబ్బిలి లక్ష్మణ్, మాజీ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కుందరి రామకృష్ణ, వైసీపీ మండల ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్, సీనియర్ నాయకుడు ఆంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల విద్యా హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## బోయితిలి సూరిమెట్ట నుర్మతి కొత్తవూరు గ్రామాలలో డోర్ టూ డోర్ కార్యక్రమం

**జి.మాడుగుల.పెన్ పవర్.సెప్టెంబర్ (1)** మన రాష్ట్ర ముఖ్యమంత్రి వారియులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అదేశాల మేరకు పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో రెండు సంవత్సరం సుపరిపాలన సందర్బంగా ఇంటి ఇంటికి తిరుగుతూ మై టి డి పి యాప్ ద్వారా సర్వే చేస్తూ ప్రభుత్వ పథకాలు గురించి వివరిస్తూ ఇ యొక్క కార్యక్రమం చెయ్యం జరిగింది ఇ కార్యక్రమం లో పాల్గొన్నవారు ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు రాష్ట్ర కార్యదర్శి కోటగుల్లి సుబ్బారావు ఎం పి పి లొంబొరి అప్పలరాజు ౹౹౹ సెల్ ఉపధ్యక్షులు సోమేలి చిట్టీబాబు మండల అధ్యక్షులు వంతల కొండలరావు రాష్ట్ర మహిళా కార్యదర్శి బొర్ర విజయరాణి టీడీపీ సీనియర్ నాయకులు పిన్నాయ్య ఎక్స్ సర్పంచ్ కిడారి బీంబాబు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గబ్బాడి కుమారి వైస్ ఎంపీపీ వంతల



కృష్ణ మూర్తి క్లస్టర్ ఇంచార్జి కోరాబు శ్రీనివాస్ నాయుడు యూనిట్ ఇంచార్జి కిడారి రమేష్ సీనియర్ నాయకులు పాటి బీంబాబు మండలంలో ఉన్నాటివంటి వివిధ హోదాలో ఉన్నటి వంటి సర్పంచ్ లు ఎంపీటీసీ లు సీనియర్ నాయకులు కార్యకర్తలు యూనిట్ ఇంచార్జి లు బూత్ ఇంచార్జి లు కె ఎస్ ఎస్ లు పాల్గొన్నడం జరిగింది.

## వైయస్సార్సీపి నాయకుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం.



**మారికవలస గురుకులాన్ని కొనసాగించాలి.**

**మాజీ సర్పంచ్దురియా పుష్పలత.**

**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 1.**గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం న్యాయపోరాటం చేస్తున్న తమ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం ఏమాత్రం తగదని చింతపల్లి మాజీ సర్పంచ్ దురియా పుష్పలత మండిపడ్డారు. మారికవలస గురుకుల పాఠశాలను తొలగించాలని ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాన్ని ఆమె తప్పుబట్టారు. గిరిజన విద్యార్థుల జీవితాలను కాలరాసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన బాటపట్టిన పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు, జడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, మాజీ జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణితో పాటు పలువురు వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. ?ఏజెన్సీ ప్రాంతాల్లోని పాఠశాలల్లో సరిపడా సీట్లు లేక గిరిజన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పుష్పలత ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, ఎలాగైనా చదువు పూర్తి చేసి ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నది ఆ పేద విద్యార్థుల కల అని, పాఠశాల తొలగింపు నిర్ణయంతో వారి ఉజ్వల భవిష్యత్తును ప్రభుత్వం అంధకారంలోకి నెట్టేస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అరెస్టు చేసిన నాయకులను విడుదల చేసి, మారికవలస పాఠశాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన గిరిజన విద్యార్థులకు అండగా నిలిచి వారికి సముచిత న్యాయం చేకూర్చాలని ప్రభుత్వానికి ఆమె విజ్ఞప్తి చేశారు.

## పింఛన్లు పంపిణీ చేసిన మండల తెలుగు రైతు అధ్యక్షుడు ఉర్దోబ్

పింఛన్లు పంపిణీతో ఆర్థిక భరోసా సామాజిక రక్షణ కలుగుతుందని వెల్లడి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 01.**మండలంలో గల దోడిపుట్టు పంచాయితీ, దొడిపుట్టు, గోతోర్ముండ గ్రామాలలో సామాజిక పింఛన్లు పంపిణీ చేసినట్లు మండల తెలుగు రైతు అధ్యక్షుడు కిముడు ఉర్దోబ్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అవ్వ తాతలకు, దివ్యాంగులకు, వితంతులకు ఎంతో భరోసా నిస్తుందన్నారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారికి ఆర్థిక భద్రత, సామాజిక రక్షణతో పాటు సమాజంలో ఆత్మ గౌరవంగా జీవించే అవకాశం ఇస్తుందన్నారు. ఓ పండగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అధికారులు పాల్గొన్నారు

## గూడెం పాతవీధిలో ఇంటింటికీ తెలుగుదేశం

* సుపరిపాలన, సంక్షేమ పథకాలతో రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం బాటలు: టీడీపీ--టీఎన్ఎస్ఎఫ్ నేతలు



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబరు 1:**గూడెంకొత్తవీధి మండల కేంద్రంలోని జీకేవీధి పంచాయతీ జి.పాతవీధి గ్రామంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండేళ్లలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. సుపరిపాలనతో పాటు సూపర్ సిక్స్ హామీల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని నాయకులు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. గ్రామ సమస్యల పరిష్కారంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రజలు కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొర్ర బలరాం, ముక్కాలి మహేష్, టీడీపీ మాజీ జిల్లా కార్యదర్శి, సీనియర్ నాయకులు వండలం బాలయ్య, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, బూత్ కన్వీనర్ తగ్గి సత్తిబాబు, తగ్గి బాబురావు, తెలుగు మహిళలు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ రాక్ నిర్వాసిత రైతు కుటుంబాల ఉద్యోగాలపై సందిగ్ధత

- రాజకీయ సిఫార్సులకే ప్రాధాన్యమా? భూములు కోల్పోయిన రైతుల గోడు పట్టదా?
- అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బొంతు రమణ డిమాండ్




**నర్సీపట్నం, పెన్ పవర్ (సెప్టెంబర్ 01 ) :**రైతుల భూములను పరిశ్రమల కోసం తీసుకున్న అనంతరం, అదే రైతు కుటుంబాలకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నారా? లేక రాజకీయ నాయకుల సిఫార్సులకే ఉద్యోగ నియామకాల్లో పెద్దపీట వేస్తున్నారా? అన్న ప్రశ్నలు రాచపల్లి ప్రాంతంలో చర్చనీయాంశంగా మారుతున్నాయి. అన్ రాక్ కంపెనీ పేరును మార్చి పయనీర్ కంపెనీగా కొనసాగుతున్న సంస్థ యాజమాన్యం ఉద్యోగ నియామకాల విషయంలో స్పష్టత ఇవ్వాలని అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బొంతు రమణ డిమాండ్ చేశారు. రాచపల్లి, రామన్నపాలెం, వెంకటాపురం తదితర గ్రామాల్లో పరిశ్రమల ఏర్పాటుకు భూములు కోల్పోయిన రైతు కుటుంబాల పరిస్థితిపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. భూములు తీసుకునే సమయంలో రైతు కుటుంబాలకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు, ప్రస్తుతం ఆ హామీ అమలు ఎలా జరుగుతోంది? అనే అంశాలను కంపెనీ యాజమాన్యం ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భూములు కోల్పోయిన రైతు కుటుంబంలో అర్హత కలిగిన వ్యక్తికి ఉద్యోగం రావాలంటే టీడీపీ లేదా వైసీపీ నాయకుడి సిఫార్సు తప్పనిసరిగా మారింది. నాయకులు సిఫార్సు చేయకపోతే అర్హత ఉన్న రైతు కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు ఉండవనే ప్రశ్నలను బొంతు రమణ లేవనెత్తారు.

ఉద్యోగ నియామకాలు నిజంగా అర్హత, విద్యార్హత, నైపుణ్యం ఆధారంగా జరుగుతున్నాయా? లేక రాజకీయ సిఫార్సులు కూడా ఎంపిక ప్రక్రియలో ప్రభావం చూపుతున్నాయా? అన్నది కంపెనీ యాజమాన్యం స్పష్టం చేయాలని కోరారు. రాచపల్లి, రామన్నపాలెం, వెంకటాపురం తదితర గ్రామాల్లో భూములు కోల్పోయిన రైతు కుటుంబాల్లో ఇప్పటివరకు ఎంతమందికి కంపెనీలో ఉద్యోగాలు కల్పించారనే వివరాలను బహిరంగపరచాలని బొంతు రమణ డిమాండ్ చేశారు. ఇప్పటివరకు కంపెనీలో ఉద్యోగాలు పొందిన వారి సంఖ్య, వారి అర్హతలు, ఏ గ్రామానికి చెందినవారు, వారిలో భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు చెందిన వారు ఎంతమంది అనే వివరాలను వెల్లడిస్తే అనుమానాలకు తెరపడుతుందని అన్నారు.

ఉద్యోగ నియామకాల్లో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు, సిఫార్సులు లేవని కంపెనీ యాజమాన్యం భావిస్తే, ఉద్యోగాల ఎంపిక విధానాన్ని, ఇప్పటివరకు నియమించిన ఉద్యోగుల వివరాలను ప్రజల ముందు ఉంచాలని బొంతు రమణ కోరారు. అలా చేస్తే రైతు కుటుంబాలకు ఉద్యోగాల్లో ఇచ్చిన ప్రాధాన్యత ఎంతవరకు అమలవుతుందో స్పష్టమవుతుందని పేర్కొన్నారు.

రైతుల భూములు తీసుకున్నది పరిశ్రమ కోసం అయితే.. ఉద్యోగాలు ఇవ్వడానికి రైతు కుటుంబాల అర్హత చూడాలా? లేక టీడీపీ, వైసీపీ నాయకులు చెప్పిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలా? నాయకులు చెప్పకపోతే భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు ఉద్యోగం రాదా? అని ఆయన ప్రశ్నించారు. ఈ ఆరోపణల్లో వాస్తవం లేదని కంపెనీ యాజమాన్యం భావిస్తే, ఉద్యోగ నియామకాలపై స్పష్టమైన విధానం, ఇప్పటివరకు ఇచ్చిన ఉద్యోగాల పూర్తి వివరాలను ప్రజల ముందు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.




## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

ముంచంగిపుట్టు మండలం టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 01.**ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని టిడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ అన్నారు. మండలం లోని సుజనకోట, ఏనుగురాయి పంచాయతీల పలు గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొని పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతు.. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు, వృద్ధులు, ఆపన్నులకు అండగా నిలిచే గొప్ప కార్యక్రమం కూటమి ప్రభుత్వం అందిస్తున్న 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం అన్నారు. ఈ సాయాన్ని ఇంటి వద్దకే నేరుగా అందించే సేవలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆర్థిక భద్రత కల్పించి, వారి కాళ్లపై వారు నిలబడేలా చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రేయ్యాలా కొండలరావు, కోపరేట్ డైరెక్టర్ రోబ్బగణపతి, టీడీపీ పంచాయతీ అధ్యక్షులు మట్టం ప్రసాద్ పడాల్, పిసా కమిటీ అధ్యక్షులు కొమ్ము దామోదరం, కార్యదర్శి రణఒరిబొందు, సోషల్ మీడియా కన్వీనర్ చెట్టి నవీన్ కుమార్, జనసేన పంచాయతీ అధ్యక్షులు మండి ఉమా మహేశ్వరరావు, యూనిట్ కో కన్వీనర్ వనుగు రామకృష్ణ, తలారి భాస్కరావు, వెంగడ చంద్రశేఖర్, టిఎన్టియు అధ్యక్షులు పాంగి హరీష్, యూనిట్ ఇంచార్జి కొండసీమ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## మారికవలస గురుకులం సమస్యకు తెర

- తల్లిదండ్రులతో చర్చించి నిర్ణయం.
- 35 మంది విద్యార్థులు మారికవలసలోనే కొనసాగింపు



**విశాఖ, పెన్ పవర్, సెప్టెంబర్ 01 :** మారికవలస ఎస్టీ గురుకుల పాఠశాల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరా వు, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, గురుకులం కార్యదర్శి గౌతమి మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులతో దాదాపు గంటపాటు చర్చించారు. అనంతరం విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని ఖరారు చేశారు. మారికవలస నుంచి ఇప్పటికే ఇతర ప్రాంతాల్లోని గురుకుల పాఠశాలల్లో చేరిన విద్యార్థులు అక్కడే విద్యను కొనసాగించవచ్చని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. అయితే ఆయా పాఠశాలల్లో కొనసాగడం ఇష్టం లేని విద్యా ర్థులు తల్లిదండ్రుల నుంచి లేఖ అందజేస్తే మారికవలస గురుకులంలోనే చదువుకునే అవకాశం కల్పిస్తామని చెప్పా రు. ఈ ప్రతిపాదనకు తల్లిదండ్రులు అంగీకారం తెలిపారని, ప్రస్తుతం 35 మంది విద్యార్థులను మారికవలసలోనే కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రం విషయంలో గత వారం రోజులుగా నెలకొన్న పరిణామాలపై గంటా శ్రీనివాసరావు విచారం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని రాజకీయ కోణంలోకి తీసుకెళ్లడం వల్ల విద్యా ర్థుల భవిష్యత్‌కు నష్టం కలిగే అవకాశం ఉందని అన్నారు.

విద్యార్థులు, వారి తల్లిదండ్రుల మనోభావాలను ప్రభుత్వం గౌరవిస్తుందని, వారిని ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. నీట్, ఐఐటీ శిక్షణ పొందనున్న సుమారు 600 మంది విద్యార్థులకు ప్రస్తు త కేంద్రంలోని వసతి సౌకర్యాలు సరిపోని పక్షంలో అదనపు వసతి సదుపాయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## విభిన్న ప్రతిభావంతులకు స్కూటీలు పంపిణీ

- కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యం.
- మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 01.**రాష్ట్రంలో విభిన్న ప్రతిభావంతులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, ఆత్మవిశ్వాసం, స్వావలంబన కల్పించే దిశగా ముందుకు సాగుతోందని మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్ పేర్కొన్నారు. మండలంలో గల జోలాపుట్ గ్రామంలో ప్రతిభావంతురాలైన ధోనిపాటి అలక్యకు మంజూరైన నూతన స్కూటీను కూటమి నేతలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం జగత్రాయ్ మాట్లాడుతూ.. స్కూటీలను సద్వినియోగం చేసుకుని విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను మరింతగా అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. చంద్రబాబు నాయకత్వంలో సంక్షేమానికి కొత్త ఊపిరి పోసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విభిన్న ప్రతిభావంతుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, వారు ఇతరులపై ఆధారపడకుండా తమ పనులను తాము చేసుకునేలా అవసరమైన సహాయాన్ని అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ కార్యనిర్వహక కార్యదర్శి పాంగి కామేశ్వరరావు, మండల పిఏసిఎస్ చైర్మన్ సామల బాబూజీ, క్లస్టర్ ఇంచార్జి లు బొగడైతు రామారావు, మజ్జి చిన్నిబాబు, సీనియర్ నాయకులు ఎం రఘుపతి పడాల్, మర్థ పరుశురాంలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం సెప్టెంబర్ 01 పెన్ పవర్.**మండలం,లో జర్న గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే వివరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేసిన సూపర్-6 హామీలు,రాజధాని అమరావతి అభివృద్ధి,మహిళలు,రైతులు,యువత,విద్యార్థులు,వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తోందని,గత రెండేళ్లలో అభివృద్ధి మరియు సంక్షేమం సమన్వయంతోముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన కుటుంబాల వివరాలను తెలుసుకుంటూ,ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రతి ఇంటికి చేరవేయడంతో పాటు ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామ స్థాయిలో మరింత చురుకుగా పనిచేసి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కురుపాం ఏఎంసి చైర్ పర్సన్ కడ్రక కళావతి,మండల కన్వీనర్ అడ్డాకుల నరేష్,రాష్ట్ర ట్రైకర్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య,నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి,బిజెపి మండల కన్వీనర్ కడ్రక అప్పలస్వామి,నాయకులు తాడంగి లక్ష్మణరావు,దాసు,కోటేశ్వరరావు,కృష్ణరావు,అప్పరావు,ధర్మరావు, వెంకటరావు,మురళి,భాస్కరరావు, రంజిత్,సోమేష్,సతీష్ కృష్ణ,సీతారాం,సుందర్ రావు, రమేష్,హితేష్,మాసయ్య,శరత్,అనీష్ పార్టీ నాయకులు,పార్టీ కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ మంత్రిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- గిరిజన బిడ్డల చదువుపై కూటమి ప్రభుత్వం పిడుగు
- అడ్డుకున్న మాజీ మంత్రి పుష్పశ్రీవాణి పై ఖాకీల పాశవిక దాడి!



**గుమ్మలక్ష్మీపురం సెప్టెంబర్ 01 పెన్ పవర్.**పేద,గిరిజన బిడ్డల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తూ,మారికవలస గిరిజన గురుకుల పాఠశాలనుఎత్తివేయాలని చూస్తున్న కూటమి ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.అణగారిన వర్గాల పిల్లలకు అక్షరభిక్ష పెట్టే విద్యాసంస్థలను మూసివేయడం క్షమించరాని ద్రోహం అని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూత్ వింగ్ తీవ్రంగా మండిపడ్డారు.మండల కేంద్రంలో స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ,పాఠశాల పరిరక్షణ కోసం,అమాయక విద్యార్థుల భవిష్యత్తు కోసం శాంతియుతంగా నిరసన తెలపడానికి మారికవలస గురుకులంకి వెళ్లిన మాజీ మంత్రి పుష్పశ్రీవాణి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు.ఒక మహిళా నేత అనికూడా చూడకుండా,ప్రజాప్రతినిధిగా పనిచేసిన వ్యక్తిపై పోలీసులు భౌతిక దాడికి దిగడం,బలవంతంగా అడ్డుకోవడం పోలీసుల నిరంకుశత్వానికి పరాకాష్ట.అన్నారు.పేద గిరిజన విద్యార్థులకు ఆధునిక విద్యను అందించే మారికవలస గురుకుల పాఠశాలను ఏస్వార్థ ప్రయోజనాల కోసం మూసివేయాలని చూస్తున్నారు రాష్ట్రప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.చట్టబద్ధంగా పనిచేయాల్సిన పోలీసులు పాలకుల మెప్పు కోసం ప్రజా సమస్యలపై పోరాడే విపక్షాలపై విరుచుకుపడటం న్యాయమా అని ప్రశ్నించారు.విద్యార్థుల తరపున నిలబడి ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును ఒక మాజీ మంత్రికి లేకుండా ఏ చట్టం అడ్డుకుంటోందని పోలీసులు రాజ్యాంగ రక్షకులా లేక కూటమి ప్రభుత్వ అరాచకాలకు కాపలాదారులా? ప్రశ్నించే గొంతులను పోలీసు బలగాలతో నొక్కేయాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు.పేదల విద్యా హక్కుల కోసం,గిరిజన బిడ్డల భవితవ్యం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుంది. మారికవలస గురుకులాన్ని కాపాడేంత వరకు, బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు మా ఉద్యమం ఆగదుఅని గోపాల్ హెచ్చరించారు.

## ఇంటింటికి మన్యం పోలీస్"కార్యక్రమం రేగులపాడు గ్రామంలో నిర్వహణ



**గుమ్మలక్ష్మీపురం సెప్టెంబర్ 01 పెన్ పవర్.**పార్వతీపురం మన్యం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలను అందించేందుకు నిర్వహిస్తున్న"ఇంటింటికిమన్యం పోలీస్"కార్యక్రమాన్ని మంగళవారం నాడు ఎల్విన్పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రేగులపాడు గ్రామంలో ఎల్విన్‌పేట పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ బి.శివప్రసాద్ మరియు పోలీస్ సిబ్బందిగ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని,వారి సమస్యలను తెలుసుకున్నారు.ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు,మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగానికి దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై శివ ప్రసాద్ మాట్లాడుతూ,మహిళలపై జరిగే నేరాలు,వేధింపులు,గృహహింస తదితర ఘటనల నివారణ,మహిళలు తమకు ఎదురయ్యే సమస్యలను నిర్భయంగా మా దృష్టికి తీసుకురావాలని సూచించారు.అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీ లు,బ్యాంకు ఖాతా వివరాలు,పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించవద్దని,అనుమానాస్పద ఫోన్ కాల్స్,మెసేజ్‌లు,లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100/112ను వినియోగించుకోవాలని,గ్రామంలో ఏదైనా నేరం లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు.అనంతరం.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి "ఇంటింటికి మన్యం పోలీస్" స్టిక్కర్‌ను అతికించి,తమ సమస్యలను, ఫిర్యాదులను ఎటువంటి భయాందోళనలు లేకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని,నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు."ఇంటింటికి మన్యం పోలీస్"కార్యక్రమం గుమ్మలక్ష్మీపురం మండలంలోని ప్రతి గ్రామంలో కొనసాగుతుందని ప్రజల వద్దకే పోలీస్ సిబ్బంది వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు,నేరాల నివారణ,మహిళల భద్రత,మాదకద్రవ్యాల నిర్మూలన,సైబర్ నేరాల నియంత్రణ మరియు అత్యవసర సమయాల్లో పోలీస్ సేవలను ఎలా వినియోగించుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించనున్నారు.ఈ కార్యక్రమంలో ఎల్విన్‌పేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు జనసేన నేత వీర వెంకట్ జన్మదిన శుభాకాంక్షలు

రాష్ట్రాభివృద్ధితో పాటు గిరిజన ప్రాంతాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబరు 1:**జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు జనసేన నాయకులు గొర్లే వీర వెంకట్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వీర వెంకట్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లడంతో పాటు గిరిజన ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు, విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు వంటి సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేసి గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థవంతంగా పనిచేసే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ముందుకు సాగాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే ఊరుకునే ప్రసక్తే లేదు

**మారికవలస పాఠశాలలోనే విద్యార్థులను కొనసాగించాలి.**

**ఆదివాసి గిరిజన మహిళ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ఈశ్వరి, విజయ.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 01.** మారికవలస విద్యార్థులకు తక్షణమే న్యాయం చేయాలని, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి స్పందించి మారికవలస పాఠశాలలోనే విద్యార్థులను కొనసాగించాలని ముంచంగిపుట్టు ఆదివాసి గిరిజన మహిళా సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ఈశ్వరి, విజయ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ.. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని మారికవలస పాఠశాలలో విద్యార్థులను తరలిస్తామని చెప్పి పిల్లల తల్లిదండ్రులకు మభ్యపెట్టి మోసం చేశారని, ఇది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి అరకు పర్యటన ఉండటం వల్లే వాటికి ఆటంకం కలుగకుండా ఐటీడీఏ పిఓ ఆదివాసులకు తప్పుదారి పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యరాత్రి 30 మంది పిల్లలకు బస్సులో ఎక్కించి తరలించారని, ఆదివాసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా గిరి విద్యార్థులను మభ్య పెట్టి తరలించడం చూస్తే గిరిజనుల మీద గిరిజన మంత్రికి, ఐటిడిఏ అధికారులకు ఎంత చులకన భావం ఉందో అర్థమవుతుందని, దీనిపై తీవ్రస్థాయిలో పోరుబాట పట్టక తప్పదని హెచ్చరించారు. తక్షణమే మారికవలసలోనే విద్యార్థులను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.

# 13వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**విశాఖ తూర్పు పెన్ పవర్, సెప్టెంబర్ 1:** విశాఖ తూర్పు నియోజకవర్గం 13వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు.

వార్డు తెదేపా అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు, పార్లమెంటు కమిటీ అధికార ప్రతినిధి పత్రకొండ ధర్మారావు. ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు సహా అర్హులైన లబ్ధిదారులకు సచివాలయ సిబ్బందితో కలిసి నాయకులు పెన్షన్లను అందజేశారు.

ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడు సన్యాసిరావు మాట్లాడుతూ.. సంక్షేమం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా కూటమి ప్రభుత్వం ఇంటి వద్దకే భరోసా అందిస్తోందన్నారు. ఎమ్మెల్యే నాయకత్వంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామన్నారు.

కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి,నాయకులు యల్లమిల్లి సురేష్, పి.ఐ.బాలరాజు,కనకల శ్రీను,కరణం చిన్నప్పన్న, నాగేశ్వరరావు,భూస వరలక్ష్మి, వార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

**వికలాంగురాలికి వెంటనే ట్రైసైకిల్ మంజూరు చేసిన కలెక్టర్ కె. దినేష్ కుమార్**



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ,సెప్టెంబర్ 1:** పోలవరం జిల్లాలోని వికలాంగులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు.

మంగళవారం రంపచోడవరం మండలం ముసురుమిల్లి పంచాయతీ పరిధిలోని బొర్నగూడెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా, చిన్నారులకు సకాలంలో టీకాలు వేయిస్తున్నారా లేదా అనే విషయాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. బడిఈడు పిల్లలను పాఠశాలలకు, చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా పంపిస్తున్నారా అని ముఖ్యంగా మహిళలను ఆరా తీశారు.

ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వికలాంగురాలు పల్లాల వెంకటరమణకు ట్రైసైకిల్ మంజూరు చేయాలని ఆమె తల్లిదండ్రులు, గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్ కె. దినేష్ కుమార్, వెంకటరమణకు ట్రైసైకిల్ మంజూరు చేయడంతో పాటు తక్షణమే పంపిణీ చేయించారు.

కలెక్టర్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలోని వికలాంగులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హతను బట్టి అన్ని సంక్షేమ పథకాలను అందజేస్తామని తెలిపారు. వికలాంగుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

వెంటనే స్పందించి ట్రైసైకిల్ మంజూరు చేసి పంపిణీ చేయించిన కలెక్టర్ కె. దినేష్ కుమార్‌కు వికలాంగురాలు పల్లాల వెంకటరమణ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయ ఏవో పి. జయంతి, వి. శేఖర్, గణపతి, రాజు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పటిష్టమైన పాఠ్యప్రణాళికలు రూపొందించాలి

**పీజీ బీ.ఓ.ఎస్. సమావేశం లో వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ**




**రాజమహేంద్రవరం, పెన్ పవర్ సెప్టెంబర్1 :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి వైవిధ్య విద్యావిధానమే బలమని, అన్ని విభాగాలు పటిష్ట, సందర్భోచిత, విప్లవాత్మక పాఠ్యప్రణాళికలు రూపొందించాలని, నాణ్యమైన ఉన్నత విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా సిలబస్ సిద్ధం చేయాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అన్నారు. మంగళవారం ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ మీటింగ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ, రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, డీన్ అకడమిక్ అఫైర్స్ డా.కె.రమణేశ్వరి వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుండి బీఓఎస్ చైర్మన్స్ హాజరయ్యారు. అతిథులు నన్నయ విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని 18 విభాగాలలో ప్రతి ఒక్కటీ కీలకమైన దన్నారు . సాహిత్యం , జన్యువులను , మార్కెట్ , లేదా అల్గారిథమ్‌లను వంటివి పరస్పరం ఆధారపడి ఉంటుందని తెలిపారు. పాఠ్యప్రణాళిక రూపకల్పనను పునఃరూపకల్పన చేయడం, నిపుణుల భాగస్వామ్యానికి ప్రాధాన్యతనివ్వడం, అంచనా మూల్యాంకనంపై పునరాలోచన, ఆవిష్కరణలను భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే కోర్సులను ప్రోత్సహించడం, భారతీయ జ్ఞాన వ్యవస్థను ఏకీకృతం చేయడం వంటి ఐదు అంశాలను తెలియజేశారు. భౌతికశాస్త్రం నుండి రాజనీతి శాస్త్రం వరకు, జంతుశాస్త్రం నుండి ఆక్వాకల్చర్ వరకు ప్రతి విభాగానికి తనదైన ప్రత్యేకత ఉందని చెప్పారు.

డీన్ అకడమిక్ అఫైర్స్ డా.కె.రమణేశ్వరి మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఉన్న పీజీ కళాశాలలకు చెందిన పాఠ్య ప్రణాళికలు రూపకల్పన, సిలబస్ లోని మార్పులు చేర్పులు చేసేందుకు బోర్డ్ ఆఫ్ స్టడీస్ మీటింగ్ నిర్వహించా మన్నారు. దీనిలో 18 విభాగాలకు చెందిన ఆచార్యులు, విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుండి హాజరయ్యారని తెలియజేశారు. జూవాలజీ, అక్వాకల్చర్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, సైకాలజీ, ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్, ఫారసిక్ సైన్సెస్, సోషల్ వర్క్, కంప్యూటర్ సైన్స్, బోటనీ, ఇంగ్లీషు, తెలుగు, ఫిజిక్స్, జియోసైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, మాథ్మెటిక్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, మైక్రోబయోలజీ, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్స్, కామర్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ సబ్జెక్టులలో నిపుణులు పాఠ్యప్రణాళికలపై చర్చించి సిలబస్ రూపొందించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

- పింఛన్ డబ్బులకు ఎవరైనా లంచం అడిగితే ఇవ్వొద్దు
- జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 1:** రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లు సకాలంలో అందేలా చర్యలు చేపట్టిందని పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ తెలిపారు.

మంగళవారం రంపచోడవరం మండలంలోని పెద్దగెద్దాడ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛన్లను అందజేశారు.

వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర పింఛన్ లబ్ధిదారులతో జాయింట్ కలెక్టర్ ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయంపై కూడా ఆరా తీశారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మొదటి తేదీన ఇంటి వద్దకే పింఛన్ అందించే విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. పింఛన్ల పంపిణీలో ఎలాంటి జాప్యం, ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

పింఛన్ లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రతినెల రేషన్ సకాలంలో అందుతోందా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.

పింఛన్ డబ్బులకు ఎవరైనా లంచం అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. పింఛన్ మొత్తాన్ని ఎవరైనా అక్రమంగా లేదా లంచంగా డిమాండ్ చేస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ డబ్బులను వ్యక్తిగత ఖర్చులు, కుటుంబ పోషణ, ఇతర అవసరాల కోసం వినియోగించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

జాయింట్ కలెక్టర్ వెంట డిప్యూటీ ఎంపీడీవో హరిబాబు, ఏపీఎం మధు, వీఆర్వో యోసోబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలోనే కూటమి ప్రభుత్వం ముందుకు

- సిరిపురంలో పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి
- "రెండేళ్ల నమ్మకం -- ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం





**గంగవరం /మారేడుమిల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 1:** కూటమి ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రంపచోడవరం శాసనసభ్యురాలు, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి తెలిపారు.

మంగళవారం మారేడుమిల్లి మండలం దొరచింతలపాలెం పంచాయతీ పరిధిలోని సిరిపురం గ్రామంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంతో పాటు "రెండేళ్ల నమ్మకం -- ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా పింఛన్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ మొత్తాలను అందజేశారు. అనంతరం "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలు, సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు.

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ద్వారా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మారేడుమిల్లి మండల అధ్యక్షుడు గురుకు కుమార్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మల్లా దుర్గాప్రసాద్, రాష్ట్ర నూర్‌బాషా కార్పొరేషన్ డైరెక్టర్ ఫేక్ సుభాని, క్లస్టర్ ఇన్‌చార్జి డాక్టర్ పల్లాల రాజకుమార్ రెడ్డి, ఐటీడీపీ రంపచోడవరం నియోజకవర్గ అధ్యక్షుడు పాము రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి కర్రీ సన్యాసిరెడ్డి, యూనిట్ ఇన్‌చార్జి అందాల సూర్యనారాయణ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బి.శెట్టి అప్పాజీ, సుండం ప్రకాష్‌రావు, కట్రం సోమరాజు, విండెల గోపి, మాజీ సర్పంచ్ వీరవల్లి జార్జిబాబు, మాజీ ఎంపీటీసీ కానెం విజయలక్ష్మి, మాదాసి తిరుపతిరావు, సుంద్రం అబ్బాయిదొర, కత్తుల బంగారు రెడ్డి, కత్తుల కర్రెడ్డి, కత్తుల శ్రీనివాసరెడ్డి, దూడ ప్రణీత్, గొర్లే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com